

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

తుపాను ప్రభావంతో పంటలు భారీగా దెబ్బతిన్నాయి. ముంపు ముంచుకొస్తుందని ప్రభుత్వానికి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా జగన్ రెడ్డి వాటిని పెడచెవిన పెట్టారు. ఫలితంగా రైతులు పెద్దఎత్తున నష్టపోయారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వచ్చిన హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో నాడు ప్రత్యేక జీవోల ద్వారా పరిహారం పెంచి ఇవ్వడం జరిగింది. టీడీపీ ప్రభుత్వం పెంచిన పరిహారాన్ని తరువాత కాలంలో వైసీపీ ప్రభుత్వం అనుసరించకపోగా...దాన్ని మళ్లీ తగ్గించింది. రైతులకు పరిహారం పెంచి న్యాయం చేసేవరకు టీడీపీ అండగా ఉంటుంది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్రమోదీ, ప్రముఖుల శుభాకాంక్షలు 3

ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం సిగ్గుమాలిన చర్య: చంద్రబాబు 2

గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటులో జోక్యం చేసుకోండి: టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు 5


### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

## నేడు, రేపు చంద్రబాబు పర్యటన

**ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పంటనష్టం పరిశీలన**

**రైతులను ఓదార్చి బాసటగా నిలవనున్న టీడీపీ అధినేత**

అమరావతి: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి, బాధిత రైతులకు బాసటగా నిలవనున్నారు. అధికారంలో ఉన్నా, లేక పోయనా విపత్తుల వేళ ప్రజలకు అండగా నిలిచే చంద్రబాబు మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తగ్గిన రెండురోజుల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరారు. శుక్రవారం నుంచి రెండు రోజులపాటు చంద్రబాబు పర్యటన కొనసాగనుంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో టీడీపీ అధినేత పర్యటించనున్నారు. శుక్రవారం వేమూరు, తెనాలి, బాపట్ల నియోజకవర్గాల్లో పర్యటించనున్న చంద్రబాబు రాత్రికి బాపట్లలో బస చేయనున్నారు.



- మిగతా 2లో..

## 12 మందితో కొలువుదీరిన

# రేవంత్‌రెడ్డి



- ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క
- మరో 10 మంది మంత్రుల ప్రమాణ స్వీకారం
- భట్టి - రెవెన్యూ, ఉత్తమ్ - హెూమ్, దుద్దిళ్ల శ్రీధర్ - ఆర్థికం
- కొండా సురేఖ, సీతక్కలకు మంత్రివర్గంలో స్థానం
- సీనియర్లతో మంత్రివర్గం కూర్పు
- ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం
- చంద్రబాబు శుభాకాంక్షలు

ఎనముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మొదటి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా నిన్న మధ్యాహ్నం 1.20 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన సిఫార్సు మేరకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ మరో 11 మంది చేత కూడా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమమంతా హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో భారీ జనం సమక్షంలో హర్షోల్లాసాల నడుమ జరిగింది. ఓపెన్ టాప్ జీపులో కాంగ్రెస్ మాజీ అధినేత సోనియాగాంధీతో కలిసి రేవంత్‌రెడ్డి సభా వేదికకు చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు, ఇండియా కూటమికి చెందిన నేతలు, పలువురు పార్లమెంట్ సభ్యులు, కొత్తగా ఎన్నికైన తెలంగాణ శాసనసభ సభ్యులు, రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఇతర ప్రముఖులు భారీ సంఖ్యలో ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

- మిగతా 2లో..

### పట్టిసీమ, డ్రైనేజీ వ్యవస్థపై జగన్ సర్కార్ నిర్లక్ష్యం..

# సమస్య తీవ్రం!

- మూడు రోజులైనా చేలల్లోంచి కదలని నీరు
- నీటిలో నానుతున్న వరి



పంట చేలో నిలిచిన వరద నీటిని బయటకు పంపేందుకు పారతో కాల్వను తవ్వుతున్న టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామనాయుడు

మిచౌంగ్ తుఫాన్ మిగిల్చిన విషాదం నుంచి రైతాంగం తేరుకోలేదు. చెరువులను తలపిస్తున్న పంట చేలను చూస్తూ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మూడు రోజులైనా చేలల్లోంచి నీరు బయటకు పోకపోవటంతో నీటిలో నానుతున్న పంటను చూసి రైతు గుండె బరువవుతోంది. తుఫాన్ కారణంగా వీచిన గాలులు, వర్షానికి వరి పంట మొత్తం నేలకొరిగిపోయింది. గత మూడు రోజులుగా వర్షంలో నాని ఉండడంతో ధాన్యం మొలకలు వస్తున్న పరిస్థితి. పంట కోసి నూర్పిళ్లు చేస్తే కనీసం ఖర్చులు కూడా రావని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల పంటను రైతులు ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు.

- మిగతా 3లో..

## విశాఖ ఉక్కు భావోద్వేగంతో కూడిన అంశం: పవన్



6

### ప్రజల భాగస్వామ్యంతో ముందుకు పోతాం

## 'ఇది రేవంతన్న మాట'

- ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్పు
- అడ్డొస్తున్న ప్రగతి భవన్ ఇనుప కంచెను బద్దలు కొట్టిస్తాం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ప్రజల స్వేచ్ఛను రక్షిస్తామన్న రేవంత్‌రెడ్డి



2

## న్యాయస్థానాల్నే తప్పుదోవ పట్టించే దుస్థితికి దిగజారిన ఏజీ: మాణిక్యరావు

- టీడీపీ రాగానే ఇసుక దోపిడీ లెక్కలు తేల్చి, తిన్నదంతా కక్కిస్తాం

3

## 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### తెలంగాణ క్యాబినెట్ తొలిభేటీలో నిర్ణయం

6

### చంద్రబాబు 16 లక్షల మంది రైతులకు బీమా అందిస్తే..

## జగన్ 16 మందికే: పట్టాభి

- ఇదేనా జగన్‌రెడ్డి పదేపదే చెప్పే రైతు పక్షపాత ప్రభుత్వం
- నాలుగున్నరేళ్లలో రైతులకు చెల్లించిన పంటల బీమా సొమ్ము ఎంతో తక్షణమే బయటపెట్టాలి
- పూర్తి వాస్తవాలతో జగన్‌రెడ్డి శ్వేతపత్రం విడుదలచేయాలి



5

# 12 మందితో కొలువుదీరిన రేవంత్‌రెడ్డి

## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం సిగ్గుమాలిన చర్య: చంద్రబాబు



అమరావతి: బాపట్ల జిల్లా బర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయటాన్ని టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడు తీవ్రంగా ఖండించారు. కొందరు దుండగులు బుధవారం అర్థరాత్రి వేళ గ్రామంలోని విగ్రహం తల పగులగొట్టి పరారయ్యారు. ఈఘటనపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుమాలిన చర్య అని చంద్రబాబు మండిపడ్డారు. మహనీయుల పట్ల అగౌర వంగా వ్యవహరించడం వైకాపా అహంకారానికి నిదర్శనమన్నా రు. బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజల గుండెల్లో నుంచి ఎన్టీఆర్‌ను తొలగించలేరు: అచ్చెన్నాయుడు



అమరావతి: బాపట్ల మండలం బర్తిపూడిలో వైసీపీ అల్లరి మూకలు ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయటంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వాళ్ళు ధ్వంసం చేసింది విగ్రహాన్ని కాదని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకను అని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్టీఆర్‌ను అడుగడుగునా అవమానిస్తున్నారని మండి పడ్డా రు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించారని, విగ్రహా లపై దాడులు చేస్తున్నారని అన్నారు. అధికారమదంతో పేర్లు మార్చగలరు, విగ్రహాలు పగులగొట్టగలరేమో కానీ ప్రజల గుండె ల్లో నుంచి ఎన్టీఆర్‌ను తొలగించలేరని స్పష్టం చేశారు. అధికారమ దంతో అన్నగారి విగ్రహాలు పగులగొడుతున్న వారి ఒళ్లు పగల కొట్టడం ఖాయమని హెచ్చరించారు. దుండగులపై పోలీసులు వెం టనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## ఓటమి భయంతోనే వైసీపీ దుశ్చర్యలు: లోకేష్



అమరావతి: బాపట్ల మండలం బర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహం కూల్చివేతపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఓటమి భయంతో వైసీపీ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. తెలుగు ప్రజల గుండెల్లో కొలు వైన ఎన్టీఆర్ స్థానాన్ని ఆయన విగ్రహాల కూల్చివేతతో వైసీపీ చెరిపేయలేదన్నారు. 3నెలల్లో కూల్చినవారితోనే ఎన్టీఆర్ విగ్రహం కూల్చిన చోటే మళ్లీ పెట్టిస్తామన్నారు. జై తెలుగుదేశం.. జోహార్ ఎన్టీఆర్ అని లోకేష్ అన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం బాధాకరం: బాలకృష్ణ



అమరావతి: బాపట్ల మండలం భర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసాన్ని టీడీపీ నాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రంగా ఖండిరచారు. అర్ధరాత్రి సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడటం పిరికిపందచర్య. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్టీఆర్ విగ్రహంపై ఈ అమానుష ఘటన తీవ్రంగా బాధించింది. అన్నగారిని అవమానించడమంటే తెలుగువారిని అవమానించడమే. రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా మహనీయులను అవమానించే చర్యలు పరిపాటిగా మారాయి. విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలో భాగంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. మరోసారి విధ్వంసక ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు.

### సీనియర్లే మంత్రులుగా

తెలంగాణ శాసనసభలో 119 సభ్యులుండగా నియమాల మేరకు మంత్రివర్గంలో 18 మంది ఉండవచ్చు. నిన్న ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులంతా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులే. మొదటి విడతలో ప్రమాణ స్వీకారం చేసినవారంతా పరిశీలకులు, మీడియా ఊహించిన పేర్లే. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓడినవారికి, పార్టీ కోసం సీట్లను త్యాగం చేసిన కొంతమందికి మంత్రివర్గంలో స్థానం కల్పించవచ్చని వార్తలు వచ్చినా మొదటి విడతలో గెలిచినవారే మంత్రులయ్యారు.




### మంత్రుల శాఖలు

ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన కొద్ది సేపటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త మంత్రు లకు శాఖలు కేటాయించారు. వాటి వివరాలు :

| సంఖ్య | మంత్రి పేరు | శాఖ |
|---|---|---|
| 1. | భట్టి విక్రమార్క మల్లు | ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ |
| 2. | ఉత్తమ్ కుమార్‌రెడ్డి | హెూం శాఖ |
| 3. | దామోదర రాజనరసింహ | ఆరోగ్యం |
| 4. | కోమటి రెడ్డి వెంకటరెడ్డి | మున్సిపల్ శాఖ |
| 5. | డాక్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు | ఆర్థిక శాఖ |
| 6. | పొంగులేటి శ్రీనివాసరెడ్డి | ఇరిగేషన్ |
| 7. | పొన్నం ప్రభాకర్ | బీసీ సంక్షేమం |
| 8. | కొండా సురేఖ | బీసీ సంక్షేమం |
| 9. | ధనసరి అనసూయ సీతక్క | గిరిజన సంక్షేమం |
| 10. | తుమ్మల నాగేశ్వరరావు | రోడ్లు, భవనాలు |
| 11. | జూపల్లి కృష్ణారావు | పౌర సరఫరాలు |

### సామాజిక కూర్పు

నిన్న ఏర్పడిన రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నలుగురు రెడ్లు, ఇద్దరేసి బీసీలు, ఎస్సీలు, ఒక ఎస్టీ, బ్రాహ్మణ, కమ్మ, వెలమ కులాల నుంచి ఒకరు చొప్పున ఉన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన 12మందిలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మరో 10మంది తెలుగులో ప్రమాణ స్వీకా రం చేయగా.. దామోదర్ రాజనరసింహ ఆంగ్లంలో చేశారు. 11మంది దైవసా క్షిగా ప్రమాణం స్వీకరించ గా సీతక్క పవిత్ర హృద యం సాక్షిగా చేశారు.

### రెండు ఫైళ్లకు ఆమోదం

ప్రమాణ స్వీకార కార్య క్రమం ముగిసిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన 6హామీలతో కూడిన 'అభయహస్తం'అమ లుకు సంబంధించిన ఫైల్‌పై నూతన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మొదటి సంతకం చేశారు. దివ్యాంగురాలు రజనికి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాన్నిస్తూ రెండో సంతకం చేశారు.

### రేవంత్‌రెడ్డికి పలువురు శుభాకాంక్షలు

ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన రేవంత్‌రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజారంజకం గా పాలించాలని, ప్రజాసేవచేసే దిశలో భవిష్య త్తు విజయవంతంకావాలని తెదేపా అధినేత చం ద్రబాబు ఆకాంక్షించారు. రేవంత్‌రెడ్డి తమ బాధ్య తలు విజయవంతంగా నిర్వర్తించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆకాం క్షించారు. రేవంత్‌రెడ్డి రాజకీయంగా ఎన్నో ఒత్తి డులు ఎదుర్కొని, ఎన్నో పోరాటాలు చేసి సీఎం స్థాయికి ఎదిగారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, భారాస నేత హరీష్‌రావు, నంద మూరి రామకృష్ణ, ఇతర ప్రముఖులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతో ముందుకు పోతాం

## 'ఇది రేవంతన్న మాట'

- ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా మార్పు
- ప్రజలు ఎప్పుడైనా కలిసి ఆలోచనలను పంచుకోవచ్చు
- అడ్డొస్తున్న ప్రగతి భవన్ ఇనుప కంచెను బద్దలు కొట్టిస్తాం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ప్రజల స్వేచ్ఛను రక్షిస్తామన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాలకు న్యాయం చేస్తూ, అభివృద్ధి, సంక్షేమాలతో పక్క రాష్ట్రాల తోనే కాక ప్రపంచంతోనే పోటీ పడే దిశగా



ముందుకు సాగుతామని.. ఇది రేవంతన్న మాట అని రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిన్న ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన వెంటనే ఆయన ఎల్బీ స్టేడియంలో కార్యక్రమానికి హాజరైన ప్రజా సందోహాన్ని ఉద్దేశించి క్లుప్తంగా ప్రసంగించారు.

ప్రజలకు, ముఖ్యమంత్రికి అడ్డుగా ప్రగతి భవన్ చుట్టూ ఏర్పాటైన ఇనుప కంచెను బద్దలు కొట్టిస్తామని.. ప్రజలు ఎప్పుడైనా వచ్చి తమ ఆలోచనలను తనతో నేరుగా పంచుకోవచ్చని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రగతిభవన్ పేరును జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌గా మారు స్తామని.. ఈ రోజు ఉదయం 10గంటలకు అందులో మొదటి ప్రజా దర్బార్ నిర్వహిస్తామని రేవంత్ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, ప్రజల స్వేచ్ఛ కు అండగా నిలుస్తామని, శాంతిభద్రత లను కాపాడతామని, అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను పటిష్టంగా అమలు చేస్తూ పేదలకు, నిస్సహాయకులకు,నిరుద్యోగులకు అండగా నిలు స్తామని కొత్త ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతాయుతంగా వినియోగించి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. పదేళ్లపాటు ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని కాంగ్రెస్ జెండాలను మోసిన కార్యకర్తలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ అండతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నాయకత్వంలో, రాహుల్ గాంధీ సూచనలతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రసంగాన్ని 'జై సోనియమ్మా' అంటూ ప్రారంభించి అదే నినాదంతో ముగించారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

## నేడు, రేపు చంద్రబాబు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

శనివారం పర్చూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో బాబు పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా తుపాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడంతో పాటు రైతులను నేరుగా కలుసుకోనున్నారు. రైతులను పరామర్శించి వారికి చంద్రబాబు ధైర్యం చెప్పనున్నారు. చంద్రబాబు శుక్రవారం ఉదయం ఉండవల్లిలోని తన నివాసం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి తొలుత తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు గ్రామానికి చేరుకుని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి వేమూరు నియోజకవర్గం అమృతలూరులో మండలంలో దెబ్బతిన్న పంటచేలను పరిశీలించిన అనంతరం అరగంట పాటు రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెబుతారు. ఆ తరువాత రేపల్లె నియోజకవర్గం నగరం మండలంలోని ఉత్తరపాలెం గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తారు. అనంతరం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని పాతనందాయపాలెంలో దెబ్బతిన్న పొలాలను పరిశీలించి, బాపట్ల చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు.

## రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు

### రాష్ట్రానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని హామీ



ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఇంగ్లీష్, తెలుగు భాషల లో ప్రధాని ట్వీట్ చేశారు. తెలంగాణకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చా రు.'తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవం త్‌రెడ్డికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు.

## రేవంత్ రెడ్డికి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు



అమరావతి: తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చె న్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. మిత్రుడు రేవంత్‌రెడ్డి రాజ కీయంగా ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సీఎం స్థాయికి ఎదిగారు. తనబాధ్యతలు విజయవంతంగా నిర్వ ర్తించాలని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

## మాజీ ఎంపీ కంభంపాటి అభినందనలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనరావు అభినందనలు తెలియజేశారు. జడ్పీటీసీ మెంబరుగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా అంచె లంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం అనన్య సామాన్యం..ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు, సంక్షోభాలనే అవకా శాలుగా మార్చుకున్నాడు, పట్టుబట్టి తన గమ్యం చేరుకున్న రేవంత్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం..17ఏళ్ల రాజకీయ జీవితంలోనే అత్యున్నత స్థానానికి చేరుకోవడం వెనుక అవి శ్రాంత పోరాటం ఉంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేర్చేదిశగా ఆయన పాలన ఉండాలని ఒక ప్రకటనలో కంభంపాటి ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ శుభాకాంక్షలు

రేవంత్‌రెడ్డికి టీడీపీ నాయకుడు, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల హక్కులు, ఆకాంక్షల కోసం అలు పెరగని పోరాటం చేసి సార్వత్రిక ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డికి, కేబినేట్ మంత్రులకు నా అభినందనలు... ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో పయ్యావుల పేర్కొన్నారు.

# పట్టిసీమ, డ్రైనేజీ వ్యవస్థపై జగన్ సర్కార్ నిర్లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కప్తానుపాలెంలో ఆరు ఎకరాల పంటను రైతు గంటా సుబ్బారావు ఆవేదనతో దమ్ము చేయించాడు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను ట్రాక్టర్‌తో తొక్కించేయడం బాధగా ఉందని వాపోయాడు.

ప్రకృతి విపత్తులను మనం అడ్డుకోలేం. అయితే పాలకులు ముందుచూపుతో వ్యవహరిస్తే విపత్తుల వల్ల జరిగే నష్టాలను తగ్గించవచ్చు. గత చంద్రబాబు ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో ఆలోచించి అందుబాటులోకి తెచ్చిన పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విస్మరించటం ప్రస్తుతం రైతుల పాలిట శాపంగా మారింది. అదే సమయంలో పొలాల్లోంచి మురుగునీరు బయటకు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థను కూడా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం మరో ఘోర తప్పిదం. మురుగు కాలువలు పూర్తిగా పూడికతో నిండిపోయినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోలేదు. ఆ నిర్లక్ష్యమే ఇప్పుడు రైతులను నిండా ముంచేసింది.

తుఫానులు వచ్చేలోగా వరి పంట ఇంటికి వచ్చేలా పంట సీజన్‌ను ముందుకు జరపడంలో గత చంద్రబాబు ప్రభుత్వం చూపించిన చొరవను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేశారు. జగన్ పాలనలో యువతకు ఉపాధి చూపే పారిశ్రామిక రంగమైనా, ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టే వ్యవసాయ రంగమైనా నిర్లక్ష్యానికి గురవడం సాధారణ విషయంగా మారిపోయింది.

చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పట్టిసీమ ప్రాజెక్ట్ పూర్తి చేసి కృష్ణా డెల్టా రైతులకు జూన్ మెదటివారంలోనే నీటిని విడుదల చేసింది. వెంటనే నారు పోసుకుంటే జులైలో నాట్లు పూర్తి చేసుకోవచ్చు.

నవంబరులోగా వరి కోతలు పూర్తవుతాయి. దీంతో నవంబర్, డిసెంబర్‌ల్లో వచ్చే తుఫాన్ల నుంచి పంటను కాపాడవచ్చు. రైతులు పట్టిసీమ ఫలాలను పూర్తిస్థాయిలో అందుకునే దశలో రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి జగన్ రెడ్డి అధికారంలోకి రావటంతో పరిస్థితి మళ్లీ మెదటికి వచ్చింది. తాము అధికారంలోకి వచ్చాక కూడా జూన్ లోనే నీటిని విడుదల చేస్తున్నామని జగన్ ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ పూర్తి స్థాయిలో అమలు జరగటం లేదు.

సాధారణంగా నవంబరు, డిసెంబర్ నెలల్లో తుఫాన్లు వస్తుంటాయి. ఈలోగా వరి కోతలు పూర్తయితే రైతుల్ని భారీ నష్టం నుంచి కాపాడవచ్చు. జగన్ ప్రభుత్వం ఈ దిశగా



మురుగు కాలవలు సరిగా లేకపోవటంతో చేలలో నీరు బయటకు వెళ్లకుండా నిలబడటంతో తీవ్రంగా నష్టపోయామని చెబుతున్న యలవర్రు గ్రామానికి చెందిన రైతులు

ఆలోచనే చేయడం లేదు. దీని కారణంగానే ప్రస్తుత ఏడాది కూడా లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోవాల్సివచ్చింది. నూర్పిడి చేసి ఒడ్డుకు చేర్చిన లక్షల టన్నుల ధాన్యం తడిసింది. పది, పదిహేను రోజుల ముందే కోతలు ముగిసి ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు వాపోతున్నారు.

అదే సమయంలో అత్యంత కీలకమైన కాలువల మరమ్మతులను వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. వాటి నిర్వహణకు నిధులు కూడా ఇవ్వడం లేదు. దీంతో కాలువలు ఎక్కడికక్కడే పూడికతో నిండిపోయాయి. నీరు విడుదల చేసినా పొలాలకు సక్రమంగా నీరందటం లేదు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారింది. ఈ కారణంగానే గతేడాది డెల్టాలో కొన్ని చోట్ల పంట విరామం కూడా ప్రకటించడం గమనార్హం.

జగన్ పాలనలో పంట కాలువలు, మురుగునీటి డ్రైన్లు బాగు చేయకపోవడం వల్ల చేలల్లో నీరు త్వరగా బయటకు వెళ్లే వీలు లేక పంట కుళ్లిపోతోంది. కోతకోసిన వరిపనలు నీటిలో తేలియాడుతుండగా, మరికొంత మేర కోత కోయని వరి నేలవాలి నీటిలో నానుతోంది. కుప్పలు వేసిన పొలాల్లో నీరు నిలిచి కుప్పల్లోకి నీరువెళ్లి తడిసిపోగా, యంత్రాలతో కోతకోసి రోడ్లపక్క ఎండబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు పట్టాలు కప్పి రైతులు తంటాలు పడినప్పటికి వర్షపునీరు నిలబడి మొలకలు వస్తున్నాయి.

వర్షం ఆగడంతో పొలాల్లో నీరు బయటకు పోయేందుకు, ధాన్యం రాశుల వద్ద నీటిని తొలగించే ప్రయత్నంలో రైతులు నానా పాట్లు పడుతున్నారు. ఇదిలా ఉండగా పొలాల్లో వేసిన మినుము విత్తనాలు నీటిలో కుళ్లిపోగా మరలా విత్తనాల కోసం రైతులు పరుగులు పెడుతున్నారు. పలువురు రైతులు ఆయా గ్రామాల్లోని ఆర్‌బీకేల వద్దకు వెళ్లి ధాన్యం కొనాలని కోరుతుంటే ఆరబెట్టి తీసుకురావాలని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. 17 శాతం కన్నా ఎక్కువ తేమ ఉందని ధాన్యం కొనుగోలు చేయటం లేదు.

తేమ శాతం అంక్షలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈ ఏడాది కృష్ణా డెల్టాలో భూములకు వరి పొట్టపోసుకునే దశలో నీటి ఎద్దడి ఎదురైంది. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడి వేలాది రూపాయలు వ్యయం చేసి ఆయిల్ ఇంజన్లద్వారా నీటిని పొలాలకు పారించుకుని పంటలు కాపాడుకున్నారు. పంట చేతికందే దశలో మిచౌంగ్ తుఫాన్ విరుచుకుపడి రైతులను కోలుకోలేని దెబ్బతీసింది.

### ఇది ప్రభుత్వ వైఫల్యమే: ఆనందబాబు

ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. నీట మునిగిన చేలను స్వయంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. రైతులు ఇబ్బంది పడకూడదని పట్టిసీమ ద్వారా నీళ్లు అందించి డెల్టా రైతాంగాన్ని ఆదుకున్నార న్నారు. ఈ ప్రభుత్వం పట్టిసీమను పూర్తిగా పడుకోబెట్టి నీళ్లు ఇవ్వకుండా ఆలస్యం చేసింది. పది రోజులు ఆలస్యంగా పట్టిసీమ ద్వారా నీళ్ళు ఇచ్చింది. అదే నీళ్లు ముందు ఇచ్చినట్లయితే ఈరోజు ఈ తుఫాన్ నుంచి ప్రతి ఒక్కరు తప్పించుకునేవాళ్లు. వేమూరు నియోజక వర్గంలో 96 వేల ఎకరాలు వరి పంట సాగవుతోంది. అందులో కేవలం 10 శాతం మాత్రమే పంట చేతికి వచ్చింది. మిగిలిన 86 వేల ఎకరాల్లో కొంత కోత కోసి ఓదెల మీద ఉంది, కొంత ధాన్యం కల్లాల మీద ఆరబోశారు. మిగతాది కోయ కుండా అలాగే నీట మునిగి ఉంది. ఇప్పటికి నాలుగు రోజులు పంట నీట మునిగి ఉంది. అది ఎందుకు పనికి రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### పాలకుల నిర్లక్ష్యమే ముంచేసింది: నిమ్మల

ప్రకృతి విపత్తు కంటే పాలకుల నిర్లక్ష్యమే రైతులను నిలువునా ముంచేసిందని టీడీఎల్పీ ఉపనేత, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన తన నియోజకవర్గంలో నీట మునిగిన పొలాలను పరిశీలించి, చేలల్లోంచి నీరు బయటకు వెళ్లేలా స్వయంగా కాలవలను పారతో తవ్వి రైతులకు సాయం చేశారు.

# న్యాయస్థానాల్నే తప్పుదోవ పట్టించే దుస్థితికి దిగజారిన ఏజీ: మాణిక్యరావు

- ఇసుకాసురుడు జగన్ రెడ్డి ఇసుక దోపిడీని సమర్థిస్తూ నిస్సిగ్గుగా ఏజీ శ్రీరామ్ అబద్ధాలు
- టీడీపీ రాగానే ఇసుక దోపిడీ లెక్కలు తేల్చి, తిన్నదంతా కక్కిస్తాం

అమరావతి:రాష్ట్రంలో జగనాసురిడి ఇసుక దోపిడీని సమర్థిస్తూ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ న్యాయస్థానాలనే తప్పుదారి పట్టించే దుస్థితికి దిగజారారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. రాష్ట్రంలోని సహజ వనరులను దారుణంగా దోచేస్తున్న జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం... తుఫాన్ వల్ల సర్వం కోల్పోయిన రైతుల కన్నీళ్లు తుడవడానికి మాత్రం మీనమేషాలు లెక్కిస్తోంద న్నారు. ప్రజలంతా అన్నం,ఇతర ఆహారపదార్థాలు తిని కడుపు నింపుకుంటుంటే, ఈ ముఖ్యమంత్రి, అతని దొంగల ముఠామాత్రం ఇసుకను భోంచేస్తూ వేల కోట్లు దోచేస్తోందన్నారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యా లయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను జగన్‌రెడ్డి.. అతని ఇసుక మాఫియా దారుణంగా తవ్వేస్తోందన్నారు. అక్ర మంగా ఇసుకను పక్కరాష్ట్రాలకు తరలించి నాలుగేళ్ల లోనే జగన్‌రెడ్డి రూ.40వేల కోట్లు దోచేశాడు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థకు ఇచ్చిన టెండర్ కాలపరిమితి ముగిశాక కూడా ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగిస్తోంది. కృష్ణా నది సహా.. ప్రధాన నదీగర్భాల్లోని ఇసుకను దోచేస్తున్నారని కొంద రు పర్యావరణ పరి రక్షకులు ప్రభుత్వంపై ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్)లో ఫిర్యాదు చేశారు. ఎన్జీటీ ఆ ఫిర్యాదులపై విచారణ జరుపుతున్నా కూడా ఆపకుండా ఏపీ ప్రభుత్వ కనుసన్నల్లో ఇసుకదోపిడీ కొనసాగుతూనే ఉంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి నేతృత్వంలో సాగుతున్న ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. జేపీ పవర్ వెంచర్స్ ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఇసుక తవ్వకాలు.. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం వంటి వివరాలు ఏపీ జగన్ రెడ్డి సర్కార్ ప్రజల ముందు ఉంచలేదు. ఏపీ ప్రభుత్వమే తమకు బకాయి ఉందని.. జగనన్న కాలనీలకు ఇసుక తోలినందకు తమకు ఇంకా బకాయిలు చెల్లించాలని జేపీ సంస్థ చెబుతోందని మాణిక్యరావు విమర్శించారు.

### ఇసుక తవ్వకాలు జరగడం లేదన్న ఏజీ శ్రీరామ్ వ్యాఖ్యలు పచ్చిఅబద్ధం

రాష్ట్రంలో ఎక్కడా ఇసుక తవ్వకాలు జరపడానికి వీల్లేదని ఎన్జీటీ ఇచ్చిన ఆదేశాలను జగన్ సర్కార్ ధిక్కరించడం ముమ్మాటికీ చట్టాన్ని అతిక్రమించడమే. జేపీ పవర్ వెంచర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన టెండర్



గడువు మే నెలతో ముగిసింది. అప్పటినుంచీ రాష్ట్రంలో ప్రభుత్వమే ఇసుక తవ్వకాలు, రవాణా, అమ్మకాలు యథేచ్ఛగా జరుపుతోంది. ఈ 6 నెలల నుంచీ రాష్ట్రంలో ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని ఏపీ హైకోర్టులో అడ్వకేట్ జనరల్ ఎల్.శ్రీరామ్ పచ్చి అబద్ధాలు చెబుతూ.. న్యాయవాద వృత్తికే కళంకం తీసుకొచ్చాడు. ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటూ.. నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నందుకు శ్రీరామ్ నిజంగా సిగ్గుపడాలి. ఆయన రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను పరిశీలిస్తే.. అక్కడ ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో కళ్లకు కనిపిస్తుంది. ఎటువంటి ఎన్.వో.సీలు లేకుండానే వైసీపీ ఇసుకాసురులు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. జగన్‌రెడ్డి.. అతని ఇసుకమాఫియా దోపిడీ దెబ్బకు పెద్దపెద్ద నదులు కూడా వాటి ప్రవాహ మార్గాన్ని మార్చుకొని తీరం వెంబడి ఉన్న ఇళ్లు , పొలాలను ముంచెత్తే పరిస్థితి ఏర్పడింది. నదీతీరాల్లో ఇసుక మాఫియా తవ్విన భారీ గోతుల్లో పడి అనేక చోట్ల పశు వులు.. మనుషులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని మాణిక్యరావు చెప్పారు.

### ఇసుక దోపిడీ లెక్కలు తేల్చి.. తిన్నదంతా కక్కిస్తాం

ప్రకృతి సంపద అయిన ఇసుకను అడ్డగోలుగా దోచేస్తూ.. సిగ్గులేకుండా ఇంకా న్యాయస్థానాల్లో అబద్ధాలు చెప్పడం జగన్ రెడ్డి.. అతని దోపిడీ ప్రభుత్వానికే చెల్లింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రెడ్డి ఇసుక మాఫియా దోపిడీ లెక్కలు తేల్చి..ఆయన దోచిందంతా కక్కిస్తాం. ఇసుక దోపిడీలో మునిగి తేలుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులందరినీ ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ లారీలు కొని మరీ అర్థరాత్రిళ్లు కూడా ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలిస్తున్నాడు. అడ్డూ అదుపూ లేకుండా సాగిస్తున్న ఇసుకదోపిడీపై జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని మాణిక్యరావు స్పష్టంచేశారు.

చైతన్యరథం

# తెలంగాణ కొత్త మంత్రుల నేపథ్యం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డికి గతంలో ఎటువంటి పరిపాలనా అనుభవం లేదు. సీతక్క కూడా మొదటిసారి మంత్రి అయ్యారు. గతంలో ఎంపీలుగా పనిచేసిన ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.

రేవంత్‌రెడ్డి మంత్రివర్గ సభ్యుల సగటు వయస్సు 60 సంవత్సరాలు.

ఏడుగురు మంత్రులు 60 సంవత్సరాల లోపు వారు. 52 ఏళ్ల సీతక్క అత్యంత పిన్న వయస్కులు కాగా, తుమ్మల నాగేశ్వరరావు వయస్సు 70 ఏళ్లు. అందరూ విద్యాధికులే. కనీస విద్యార్హత గ్రాడ్యుయేషన్ కాగా ముగ్గురు మంత్రులు న్యాయశాస్త్రాన్ని చదవగా ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. సీతక్క డాక్టరేట్ డిగ్రీ పొందారు. కాగా సిఎంతోపాటు 11 మంది మంత్రులు కలిపి తెలంగాణాలోని 10 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లాకు చెందిన వారు కాగా ఒక్క ఖమ్మం జిల్లా నుండే ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. సూర్యాపేట జిల్లా నుండి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మెదక్ జిల్లా నుండి దామోదర రాజ నర్సింహా, పెద్ద జిల్లా నుండి శ్రీధర్‌బాబు, ములుగు జిల్లా నుండి సీతక్క, సిద్దపేట జిల్లా నుండి పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా నుండి కొండా సురేఖ, మహబూబ్‌నగర్ జిల్లా నుండి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## అనముల రేవంత్‌రెడ్డి
(కొడంగల్ నియోజకవర్గం)



పుట్టిన తేది : 8 నవంబర్ 1969
విద్యార్హతలు : బిఎ
2006 : స్వతంత్ర్య అభ్యర్థిగా జెడ్‌పిటిసిగా ఎన్నిక
2007 : స్వతంత్ర్య అభ్యర్థిగా ఎమ్మెల్సీగా ఎన్నిక, టీడీపీలో చేరిక
2009 : కొడంగల్ నుండి టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఎన్నిక
2014 : ఎమ్మెల్యేగా ఎన్నిక
2017 : కాంగ్రెస్‌లో చేరిక
2019 : ఎంపీగా ఎన్నిక
2021 : పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నిక
2023 : కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా ఎన్నిక

## మల్లు భట్టి విక్రమార్క
(మధిర నియోజకవర్గం)



పుట్టిన తేదీ : 15 జూన్ 1961
విద్యార్హతలు : ఎంఏ
ఎమ్మెల్సీ : కాంగ్రెస్ నుండి 2007 నుండి 2009
ఎమ్మెల్యే : 2009, 2014, 2019, 2023
పదవులు : ప్రభుత్వ విప్, ఉపసభా పతి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఎల్పీ నేత

## నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
(హుజూర్‌నగర్ నియోజకవర్గం)



పుట్టిన తేదీ : 20 జూన్ 1962
విద్యార్హతలు : బీఎస్సీ
భారత వైమానిక దళంలో మాజీ ఫైటర్ పైలెట్
రాజకీయ అరంగేట్రం : 1994
ఎమ్మెల్యే : 1999, 2004, 2009, 2014, 2018, 2023
ఎంపీ : 2009
పదవులు : గృహ నిర్మాణ శాఖా మంత్రి, 2004లో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, 2015 పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడు, స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు

## దామోదర రాజనర్సింహా
(ఆందోల్ నియోజకవర్గం)



పుట్టిన తేదీ : 5 డిసెంబర్ 1958
విద్యార్హత : ఇంజనీరింగ్
రాజకీయ అరంగేట్రం: 1989
ఎమ్మెల్యే : 1999, 2004, 2009, 2023
పదవులు : ఉప ముఖ్యమంత్రి, ప్రాథమిక విద్యాశాఖా మంత్రి, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్,

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి
(నల్గొండ నియోజకవర్గం)



పుట్టినతేదీ : 23 మే 1965
విద్యార్హత : ఇంజనీరింగ్
ఎమ్మెల్యే : 1999, 2004, 2009,2014,2023
ఎంపీ : 2019(భువనగిరి)
పదవులు : ఐటి, యువజన సర్వీసుల క్రీడల శాఖా మంత్రి, మౌళిక వసతుల శాఖా మంత్రి

## దుద్దిళ్ల శ్రీధర్ బాబు
(మంథని నియోజకవర్గం)



పుట్టినతేదీ : 9 మార్చి 1969
విద్యార్హత : ఎం.ఎ. ఎల్.ఎల్.బి
రాజకీయ అరంగేట్రం: 1999
ఎమ్మెల్యే : 1999, 2004, 2009, 2018, 2023
పదవులు : పౌరసరఫరాలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి
(పాలేరు నియోజకవర్గం)



**నీటిపారుదల శాఖా మంత్రి**
పుట్టినతేదీ : 28 అక్టోబర్ 1965
విద్యార్హత : దూరవిద్యలో డిగ్రీ, ఎల్ఎల్‌బి
రాజకీయ అరంగేట్రం: 2003లో వైఆర్ఎస్ కాంగ్రెస్‌లో చేరిక
2014లో వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు
2014లో ఖమ్మం లోకసభ సభ్యునిగా గెలుపు
2016లో టిఆర్ఎస్‌లో చేరిక
2023లో కాంగ్రెస్‌లో చేరిక

## పొన్నం ప్రభాకర్
(హుస్నాబాద్ నియోజకవర్గం)



**బీసీ సంక్షేమ శాఖా మంత్రి**
పుట్టిన తేదీ : 8 మే 1967
విద్యార్హతలు : ఎంఎ ఎల్ఎల్‌బి
ఎంపీ : కరీంనగర్ (2009-2014)
అనుభవం : ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఛైర్మన్

## కొండా సురేఖ
(వరంగల్ తూర్పు నియోజకవర్గం)



పుట్టిన తేదీ : 19 అగస్టు 1965
విద్యార్హత : బీకాం
రాజకీయ అరంగేట్రం: 1995లో మండల పరిషత్ ప్రెసిడెంట్
ఎమ్మెల్యే : 1999, 2004, 2009, 2023
2014లో తెరాసలో చేరిక
2018లో తిరిగి కాంగ్రెస్‌లో చేరిక
పదవులు : మహిళా,శిశు సంక్షేమ శాఖా మంత్రి

## దనసరి అనసూయ(సీతక్క)
(ములుగు నియోజకవర్గం)



పుట్టినతేదీ : జులై 9 1971
(52 సంవత్సరాలు) జగ్గన్నపేట్ గ్రామం, ములుగు జిల్లా
విద్యార్హత : పీహెచ్‌డి
1996 వరకు మావోయిస్టుగా అడవి జీవితం
రాజకీయ అరంగేట్రం: 2004లో టీడీపీలో చేరిక
ఎమ్మెల్యే : 2009,2019,2023
2017లో కాంగ్రెస్‌లో చేరిక
పదువులు : ఏఐసిసి కాంగ్రెస్ మహిళా కార్యదర్శి

## తుమ్మల నాగేశ్వరరావు
(ఖమ్మం నియోజకవర్గం)



పుట్టినతేదీ : 15 నవంబర్ 1953
విద్యార్హత : డిగ్రీ
1978లో రాజకీయ అరంగేట్రం
ఎమ్మెల్యే : 1985, 1994, 1999, 2009, 2014, 2023
2014లో టిఆర్ఎస్‌లో చేరిక
2015లో ఎమ్మెల్సీ
పదవులు : భారీ, చిన్న నీటిపారుదల శాఖా మంత్రి, రోడ్లు,భవనాలు, మహిళా శిశు సంక్షేమం, అబ్కారీ శాఖా మంత్రి

## జూపల్లి కృష్ణారావు
(కొల్లాపూర్ నియోజకవర్గం)



పుట్టిన తేదీ : 10 అగస్టు 1955
రాజకీయ అరంగేట్రం: 1999
ఎమ్మెల్యే : 1999, 2004, 2009, 2012, 2014, 2023
2011లో టిఆర్ఎస్‌లో చేరిక
2023లో కాంగ్రెస్‌లో తిరిగి చేరిక
పదవులు : ఆహార,పౌరసరఫరాల శాఖా, దేవాదాయ శాఖా మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

## చంద్రబాబు 16 లక్షల మంది రైతులకు బీమా అందిస్తే..

# జగన్ 16 మందికే: పట్టాభి

- ఇదేనా జగన్ రెడ్డి పదేపదే చెప్పే రైతు పక్షపాత ప్రభుత్వం
- నాలుగున్నరేళ్లలో రైతులకు చెల్లించిన పంటల బీమా సొమ్ము ఎంతో తక్షణమే బయటపెట్టాలి
- జగన్ రెడ్డి పాలనలో విపత్తుల వల్ల సుమారు 60 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని, రైతులు రూ.30 వేల కోట్లు నష్టపోయారు
- పూర్తి వాస్తవాలతో జగన్ రెడ్డి తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలి

అమరావతి: రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎప్పటిలానే మొద్దునిద్ర పోయిన జగన్ రెడ్డి.. అతని ప్రభుత్వం సకాలంలో స్పందించి ప్రజల్ని అప్రమత్తం చేయనందున, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోనందునే రాష్ట్రవ్యాప్తంగా భారీ నష్టం జరిగిందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్లు.. ఇతర ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబునాయుడిని మించిన నాయకుడు మరొకరు లేరన్నారు. తుఫాన్ల రాకను ముందే అంచనా వేసి, రైతుల్ని కాపాడేందుకు సరైన చర్యలు తీసుకోవడం, పంటనష్టం జరక్కుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం, ప్రజల్ని రక్షించడం, ఆస్తి-ప్రాణ నష్టాన్ని నివారించడం వంటి చర్యల్లో చంద్రబాబు ఎంతో ముందుచూపుతో వ్యవహరించేవారు. గతంలో ఆయన పనితీరు ఎలా ఉంటుందో హుద్ హుద్ .. తిత్లీ తుఫాన్ల సమయంలో కళ్లారా చూశాం. అటువంటి ఆలోచనలకు పూర్తి విరుద్ధంగా జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నేడు రాష్ట్రం మొత్తం తుఫాన్ దెబ్బకు నామరూపా ల్లేకుండా పోయింది. ఈ ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఎంత మింగుదాం.. ఏ మార్గంలో తనకు ఎంతొస్తుంది అనే ఆలోచనలు తప్ప, ప్రజల యోగక్షేమాలు పట్టవు. మింగ్‌చౌ తుఫాన్ గురించి కేంద్ర వాతావరణ సంస్థ .. ఏపీ ప్రభుత్వాన్ని ఎన్నిరోజులు ముందు హెచ్చరించింది? తీరం వెంబడి ఉన్న ఫలానా జిల్లాలు తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోనున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం.. యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఏపీ ప్రభుత్వానికి కేంద్ర వాతావరణ సంస్థ నుంచి ముందే రెడ్ నోటీసులు వచ్చింది నిజం కాదా? నోటీసులు వచ్చినా జరగబోయే నష్టాన్ని నివారించడంలో జగన్ రెడ్డి దారుణంగా విఫలమయ్యాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే నీళ్లపాలై ఎందుకూ పనికిరాకుండా పోతే రైతుపడే బాధ, వేదన ఎలా ఉంటాయో జగన్ రెడ్డికి తెలుసా? రైతు పక్షపాతిని అని చెప్పుకోవడం తప్ప ఈ ముఖ్యమంత్రికి రైతుల కష్టం ఏం తెలుసు? తుఫాన్లు.. ప్రకృతి విపత్తుల సమయంలో రైతుల్ని ఆదుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోగా పంటల బీమా సాయం చెల్లింపులో కూడా జగన్ రెడ్డి అతని చేతగాని ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని పట్టాభి విమర్శించారు.

### రాష్ట్రంలో వ్యవసాయం చేస్తున్న రైతులు కేవలం 16 మందేనా?

రైతులు పంటను నష్టపోయినప్పుడు వారిని ఆదుకోవడం కోసం కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఆ పథకం కింద చెల్లించే ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం సొమ్ముకడితే... కేంద్రప్రభుత్వం 50 శాతం సొమ్ము చెల్లిస్తుంది. రైతుల పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన విధివిధానాల అమల్లో రాష్ట్రం పరిస్థితి చూస్తే రైతులతో పాటు ప్రజలంతా నివ్వెరపోవాల్సిందే. 2023 ఖరీఫ్ సీజన్ కి ఏపీ ప్రభుత్వం కేవలం 16 మంది రైతులకే, రూ.1.42 లక్షల ప్రీమియం సొమ్ము కట్టి.. మొత్తం పంటలకు 19.50 లక్షల మేర ఇన్సూరెన్స్ చేసింది. అన్నపూర్ణగా పిలువబడే ఆంధ్రప్రదేశ్ లో కేవలం 16 మంది రైతులే ఉన్నారా.. దీనికేం సమాధానం చెబుతావు జగన్ రెడ్డీ అని పట్టాభి నిలదీశారు.

### దాదాపు 16 లక్షల మంది రైతులకు చంద్రబాబు రూ.1885 కోట్ల పరిహారం చెల్లించారు

గతంలో చంద్రబాబునాయుడి హయాంలో రాష్ట్రంలో అమలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవడానికి ఎంతగానో కృషిచేసింది. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఇచ్చిన సమాచారం మేరకు.. 2016-17లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రాష్ట్రంలో రూ.943.08 కోట్ల బీమా సొమ్ముని ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన దాదాపు 9 లక్షల మంది రైతులకు చెల్లించారు. 2017-18 లో మరో రూ.740.02 కోట్లను 7.1లక్షల మంది రైతులకు చెల్లించారు. 2018-19లో అత్యధికంగా రూ.1885.01 కోట్లను 16.02 లక్షలమంది రైతులకు చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. 2018-19లో చెల్లించిన ప్రీమియం కంటే ఎక్కువగా దేశంలోనే అత్యధికంగా 172.8శాతం ఇన్సూరెన్స్ సొమ్ముని రైతులకు నష్టపరిహారంగా చెల్లించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. ఈ వివరాలు అన్నీ కేంద్ర వ్యవసాయ శాఖ వార్షిక నివేదిక (2022-23) లోనే ఉన్నాయి. 2016లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రారంభమైనప్పటినుంచీ 2019 వరకు చంద్రబాబునాయుడు రైతులకు రూ.3569 కోట్ల బీమా సొమ్ము చెల్లించారు. అలాంటి రాష్ట్రం నేడు జగన్ రెడ్డి జమానాలో 2023 ఖరీఫ్ సీజన్లో కేవలం 16 మంది రైతులకే ప్రీమియం కట్టే దుస్థితికి దిగజారింది. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. నిజంగా రైతులపక్షాన నిలిచి.. వారికి అన్ని విధాలా అండగా నిలిచింది చంద్రబాబేనని కేంద్రప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయని పట్టాభి తెలిపారు.

### నాలుగున్నరేళ్లలో రైతులకు చెల్లించిన పంటల బీమా సాయం సున్నా

జగన్ రెడ్డి పాలనలో ఈ నాలుగున్నరేళ్లలో పదిసార్లు వివిధ రకాల ప్రకృతి విపత్తులు (తుఫాన్లు.. వరదలు. భారీ వర్షాలు) రాష్ట్రాన్ని ముంచెత్తాయి. ఈ పది సార్లలో దాదాపు 60 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతింటే.. దాదాపుగా రూ.30 వేల కోట్ల పంటనష్టం వాటిల్లింది. 2020లో వచ్చిన నివర్ తుఫాన్, అదే ఏడాది ఆగస్ట్ నుంచి అక్టోబర్ మధ్యలో వచ్చిన వరదలు, 2021లో గులాబ్ తుఫాన్ వల్ల, వర్షాలతో, నవంబర్లో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయారు. ప్రస్తుతం మింగ్ చౌ తుఫాన్ వల్ల రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. సుమారు రూ.7వేల కోట్ల నష్టం జరిగింది. ఈ విధంగా జగన్ రెడ్డి పాలనలో ఈ నాలుగున్నరేళ్లలో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, రైతులు రూ.30వేల కోట్లు నష్టపోయారు. అంత మొత్తం నష్టపోయిన రైతులకు జగన్ రెడ్డి చెల్లించిన బీమా కేవలం సున్నా. జగన్ రెడ్డి జమానాలో 2023 ఖరీఫ్ సీజన్లో కేవలం 16 మంది రైతులకే ప్రీమియం కట్టే దుస్థితి ఏర్పడింది. ఇదేనా జగన్ రెడ్డి పదేపదే చెప్పే రైతు పక్షపాతం. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి రైతులకు చెల్లించిన పంటలబీమా సొమ్ము ఎంతో తక్షణమే బయటపెట్టాలి. 2019 నుంచి 2023 వరకు ఎంతమంది రైతులకు ఎంత బీమా ప్రీమియం చెల్లించాడో.. పంటలు నష్టపోయిన రైతులకు ఎంత సొమ్ము చెల్లించాడో పూర్తి వాస్తవాలతో జగన్ రెడ్డి తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలి. రైతులపై తనకున్న చిత్తశుద్ధి ఏమిటో జగన్ రెడ్డి అన్నదాతల సాక్షిగా నిరూపించుకోవాలని పట్టాభి డిమాండ్ చేశారు.

### ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏమైంది?

2016లో మొదలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ... 2019 వరకు చంద్రబాబు నాయుడి హయాంలో ఏపీలో అద్భుతంగా అమలైంది.



జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన పథకం తమకు వద్దని, దానినుంచి బయటకు వచ్చి తానే స్వయంగా రైతుల్ని ఆదుకుంటాననంటూ.. ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పేరుతో ఒక కంపెనీ పెడతానని ప్రగల్భాలు పలికాడు. కానీ ఐ.ఆర్.డీ.ఏ.ఐ (ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా) వెబ్ సైట్లో చూస్తే.. జగన్ రెడ్డి చెప్పిన ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కంపెనీ ఎక్కడా లేదు. అటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి.. ఇటు తాను పెడతానన్న ఇన్సూరెన్స్ కార్పొరేషన్లో గానీ నమోదు కాకుండా ఏపీ రైతాంగం రెండువిధాలా జగన్ రెడ్డిని నమ్మి దారుణంగా మోసపోయింది. తొలుత ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వద్దని.. తానే సొంతంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెట్టి రైతుల్ని ఆదుకుంటానన్న జగన్ రెడ్డి మరలా కేంద్రప్రభుత్వ పథకంలోకి ఎందుకు చేరాడు. తాను ఎలాంటి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని రైతులకు తెలిస్తే...తనను ఛీ కొడతారన్న భయంతోనే జగన్ రెడ్డి మరలా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేరాడు. దానిలో చేరి చివరకు సాధించిన ఘనకార్యం ఏమిటయ్యా అంటే కేవలం 16 మంది రైతులకు ప్రీమియం కట్టడమా? రాష్ట్రంలో వ్యవసాయం చేస్తోంది కేవలం 16 మందేనా. జగన్ రెడ్డి ప్రజల్ని నిత్యం ఎలా మోసగిస్తాడో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని పట్టాభి వివరించారు.

### సిగ్గులేకుండా 'ఆడుదాం ఆంధ్రా' అంటున్నాడు

జగన్ రెడ్డి మోసాలు.. అబద్ధాల వల్లే రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రం ముందుంది. రైతుల్ని ఆదుకోలేని, చేతగాని ముఖ్యమంత్రి.. తాను మరలా రైతుల పక్షమని.. రైతుల ఉద్ధారకుడిని అని కల్లబొల్లి మాటలతో రైతుల్ని మోసగిస్తున్నాడు. రైతుల జీవితాలతో ఆడుకుంటూ సిగ్గులేకుండా ఇంకా 'ఆడుదాం ఆంధ్రా' అంటున్నారు. ఇప్పటికే ప్రజల జీవితాలతో.. మరీ ముఖ్యంగా రైతుల జీవితాలతో జగన్ రెడ్డి ఫుట్ బాల్ ఆడుకున్నాడని పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

---

## గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటులో జోక్యం చేసుకోండి

**- లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు -**

ఢిల్లీ: విభజన చట్టం అమల్లో భాగంగా ఏపీలో ఏర్పాటు చేయాల్సిన గిరిజన యూనివర్శిటీని వైఎస్ జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోంటోందని టీడీపీ ఎంపీ కె.రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. గిరిజన యూనివర్సిటీని ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయడం కోసం, నాడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చంద్రబాబు విజయనగరంలో 525 ఎకరాలు కేటాయించారని, రూ.10 కోట్లతో కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారని గుర్తు చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాజకీయ కక్షతో ఆ భూమిని రద్దు చేసి, 4 ఏళ్ళ పాటు తాత్సారం చేసి, మళ్ళీ శంకుస్థాపన చేసాడని తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేతకానిది కాబట్టి... కనీసం కేంద్రం అయినా, చొరవ



తీసుకుని గిరిజన యూనివర్సిటీతో పాటు, ఇతర కేంద్ర విద్యా సంస్థలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు సంబంధించిన బిల్లుపై గురువారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వ చర్యను హర్షించారు. అదే సమయంలో రాష్ట్రంలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయడంలో వైసిపి ప్రభుత్వ అలసత్వాన్ని ఎండగట్టారు. ఇదే అంశంపై ఎంపీ రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ "గిరిజన యూనివర్సిటీ కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ఉన్నారని.. ఈ గిరిజన యూనివర్సిటీతో అనేక రంగాలల్లో ప్రతిభావంతులు బయటికి వస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే పునర్విభజన చట్టం ఇచ్చిన అన్ని అంశాలను త్వరగా పూర్తి చేయాలి" అని పేర్కొనారు.

---

## హైకోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య పెంపునకు చర్యలు

**రాజ్యసభలో టీడీపీ ఎంపీ కనకమేడల ప్రశ్నకు రాతపూర్వక సమాధానం**



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర న్యాయ శాఖా సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ తెలిపారు. రాజ్యాంగంలోన 124, 217, 224 ఆర్టికల్స్ ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల నియమాకాలు జరుగుతాయని, ఈ పోస్టుల నియామకంలో కులాలవారీగానీ, వర్గాల వారీగానీ ఎవ్వరికీ రిజర్వేషన్లు లేవని చెప్పారు. అయితే హైకోర్టు జడ్జీల నియామకంలో సామాజిక వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రతిపాదనలు పంపే సమయంలో ఎస్సి,ఎస్టి,బీసీ, మైనార్టీ, మహిళలకు తగు ప్రాధాన్యత ఉండేలా చూసుకోవాలని హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లను తాము కోరినట్లు తెలిపారు. హైకోర్టు జడ్జీల నియామకంలో మహిళా జడ్జీల సంఖ్య పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ట్రిబ్యునల్లో 170 ఖాళీ పోస్టులు ఉన్నది వాస్తవమేనా అని మరో ప్రశ్న అడగగా రిటైర్‌మెంట్, రాజీనామాలు, ప్రమోషన్లు కారణంగా ఖాళీలు ఏర్పడ్డ మాట వాస్తవమేనని, వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని న్యాయ శాఖ సహాయ మంత్రి మేఘ్‌వాల్ తెలిపారు.

చైతన్యరథం

## వైసీపీ నిర్లక్ష్య పాలనలో అవస్థలు పడుతున్నాం

### మాజీ మంత్రి నారాయణకు సమస్యలు ఏకరువు పెట్టిన 49వ డివిజన్ ప్రజలు



నెల్లూరు, చైతన్యరథం: నెల్లూరు నగరం 49వ డివిజన్ గుండ్ల సుబ్బారెడ్డితోట ప్రాంతంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన మాజీ మంత్రి నారాయణకి టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. నారాయణ ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు నారాయణకు స్థానిక సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో తాము ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని తమ బాధలను తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న భద్రత... ప్రస్తుత వైసీపీ పాలనలో తమకు లేదంటూ ప్రజలు వాపోయారు. మిచౌంగ్ తుఫాన్‌తో తమ ప్రాంతప్రజలు అల్లాడుతుంటే ఎవరు పట్టించుకున్న పాపానపోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా చెట్లు తమ రేకుల ఇళ్లపై వాలి ఉండడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ఉన్నామని ప్రజలు నారాయణకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన మాజీ మంత్రి నారాయణ వెంటనే మున్సిపల్ అధికారులకు సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా పలువురు ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని నారాయణ... అక్కడి ప్రజలందరికీ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అవగాహన లోపంతో ప్రజలు విపత్తుల సమయంలో అవస్థలు పడుతున్నారన్నారు. తుఫాన్ విపత్తును ఎదుర్కోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అనివార్య కారణాల వల్ల తాను అందుబాటులో లేకపోయినప్పటికీ టీడీపీ శ్రేణులు ప్రజలకు భరోసా కల్పించారని, తుఫాన్ సమయంలో అండగా నిలిచారని చెప్పారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో టీడీపీ శ్రేణులు ముందున్నారని చెప్పారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా,49వ డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ బాషా,నగర మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి , సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్...రమేశ్ రెడ్డి..గౌస్ బాషా.. షబ్బీర్.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు భావోద్వేగంతో కూడిన అంశం: పవన్



విశాఖపట్నం: జీవితంలో ఎన్నో అపజయాలు ఎదుర్కొన్నా.. ఏం జరిగినా జనసేనను మరో పార్టీలో విలీనం చేయబోనని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. విశాఖలోని ఎస్.రాజా గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో కూడిన అంశమని అన్నారు. ఇదే విషయాన్ని కేంద్రంలోని పెద్దలకు సైతం చెప్పినట్లు తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే ఎలాంటి భావోద్వేగాలకు దారి తీస్తుందో తెలియదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పోరాటం.. అన్ని జిల్లాలను ఏకం చేసిన నినాదం అని ప్రైవేటీకరణ కాకుండా ప్రయత్నం చేస్తున్నామన్నారు. తాను ఎప్పుడూ ఎన్నికల కోసం ఆలోచించలేదని.. ఒక తరం కోసం ఆలోచించినట్లు చెప్పారు. ఈ తరాన్ని కాపాడుకుంటూనే రాబోయే తరం కోసం పని చేస్తానన్నారు.. తాను ఓట్ల కోసం రాలేదని.. మార్పు కోసం ఓట్లు కావాలని పవన్ వెల్లడించారు.

**ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి..**

అధికారం కోసం ఓట్లు అడగను.. మార్పు కోసం ఓట్లు అడుగుతా. ఉత్తరాంధ్ర చైతన్యం ఉన్న నేల.. అందరినీ ఆహ్వానించే నేల. ఉత్తరాంధ్ర ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళు న్నారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి.. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉండాలి. కష్టం వస్తే ఆదుకుంటామని చెప్పేందుకే జాలర్లను ఆదుకున్నా. పదవుల కోసం నేను ఎప్పుడూ ఆలోచించలేదు. మీ ప్రేమ, అభిమానంతోనే పార్టీని నడపగలుగుతున్నా. ఉత్తరాంధ్రలో కాలుష్యం బాగా తగ్గాలి. ఉత్తరాంధ్రలోని 24 బీసీ కులాలను తెలంగాణాలో బీసీలుగా గుర్తించడం లేదు. ఈ విషయమై కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇక్కడి వైకాపా నేతలు ఎందుకు అడగలేదు? ఉత్తరాంధ్ర ప్రజలకు వైకాపా నేతలు నష్టం చేస్తున్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ (డీసీ) లాభాల బాటలో ఉందంటే నేను చేసిన కృషే కారణం. స్టీల్ ప్లాంట్ గురించి ఒక్కరు మాట్లాడటం లేదు. జనసేనకు అండగా నిలబడితే స్టీల్ ప్లాంట్ కోసం నేను పోరాటం చేస్తా. ఏ అధికారం లేని నేనే ఇంత చేస్తుంటే. వైకాపా నేతలు ఎంత చేయాలి? జనసేనకు ఒక్క ఎంపీ ఉంటే. విశాఖ స్టీల్ ప్లాంటుకు సొంత గనులు తెచ్చే వాడిని అని పవన్ కల్యాణ్ వివరించారు.

జీవితంలో ఎన్నో అపజయాలు ఎదుర్కొన్నా. నా ఓటమి తర్వాత కూడా విశాఖ ప్రజలు నాతో ఉన్నారు. విశాఖ ప్రజలు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడాలి. ఏం జరిగినా జనసేనను మరో పార్టీలో విలీనం చేయను. ఈ రాష్ట్రంలో ఆడపిల్లలకు భద్రత కావాలి. ఆడపిల్లల అదృశ్యంపై మాట్లాడితే నన్నంతా ఎగతాళి చేశారు. అమిత్ షా లాంటి వ్యక్తులు చెబితేనే నేను మాట్లాడా. ఈ ప్రభుత్వం పోలీసులను సమర్థంగా వినియోగించడం లేదు. సినిమా టికెట్లు లాంటి చిల్లర విషయాలే వైసీపీ నేతలకు కావాలి. సినిమా టికెట్ల గురించి సీఎస్‌కు, ఎమ్మార్వోలకు ఎందుకు. ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే వైసీపీ కిరాయి గూండాలను ఎదుర్కొంటున్నా. తెదేపా-జనసేన ప్రభుత్వం వస్తే పోలీసు శాఖకు పూర్వవైభవం తీసుకొస్తాం సమర్థులైన పోలీసు అధికారులను నియమించి శాంతిభద్రతలు కాపాడుతాం. బాధ్యతగా మాట్లాడేవారు ఉంటేనే వ్యవస్థలు సరిగా పనిచేస్తాయి. గెలిచిన అన్ని చోట్లా విజయం సాధిస్తేనే మనం బాగా సేవ చేయగలం. రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలి. విడిపోయిన రాష్ట్రానికి మేలు జరుగుతుందనే 2014లో భాజపాకు మద్దతిచ్చా. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాల్సి ఉందని పవన్ అన్నారు.



## తెలంగాణ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నియమితులయ్యారు. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేసింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ మూడో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు నిర్వహించనున్నారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం విజయం సాధించారు. 2008లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన.. 2012లో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో టెక్స్‌టైల్స్ మంత్రిగా పని చేశారు. అయితే 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన వరుస ఓటములను చవిచూశారు. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఇక తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మంచి అనుభవం ఉండడంతో కాంగ్రెస్ ఆయనకు స్పీకర్ బాధ్యతలు అప్పగించింది.

## రైతు సమాఖ్య పిటిషన్లకు విచారణ అర్హత ఉంది: హైకోర్టు




అమరావతి: రాజధాని రైతులకు కౌలు చెల్లించాలని రైతు పరిరక్షణ సమితి, రైతు సమాఖ్య తరపున వేసిన పిటిషన్లకు విచారణ అర్హత ఉందని గురువారం హైకోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌లకు విచారణ అర్హత లేదని ప్రభుత్వ న్యాయవాదుల అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ వాదనలపై రైతుల తరపు సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం ఈ మేరకు న్యాయస్థానం స్పష్టత ఇచ్చింది. రైతులకు కౌలు చెల్లించాలని వేసిన పిటిషన్‌లకు విచారణ అర్హత ఉందని స్పష్టం చేసింది. రెండు సంఘాల్లోని రైతులందరూ కోర్టు ఫీజ్ చెల్లించాలని ఆదేశించింది. 10 రోజుల్లో కోర్టు ఫీజ్ చెల్లించిన తరువాత విచారణ జరుపుతామని హైకోర్టు చెప్పింది.

## 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### తెలంగాణ క్యాబినెట్ తొలిభేటీలో నిర్ణయం

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా డిసెంబరు 9 నుంచి రెండు గ్యారంటీలను అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం సాయంత్రం క్యాబినెట్ తొలి భేటీ ముగిసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సాయాన్ని రూ.10 లక్షల వరకు పెంపు హామీలను సోనియా పుట్టిన రోజు సందర్భంగా అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ రెండు గ్యారంటీలపై ఆయా శాఖల అధికారులతో శుక్రవారం సీఎం చర్చిస్తారని వెల్లడించారు. 2014 నుంచి 2023 డిసెంబరు 7 వరకు ఏ శాఖలో ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు.. దేనికి ఖర్చు చేశారు. వాటి ప్రయోజనాలు ప్రజలకు ఎంత వరకు చేరవయ్యాయనేదానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని భావిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తెలంగాణ ప్రజలకు తెలియజేసే విధంగా అన్ని వివరాలతో కూడిన అన్ని అంశాలు తెలియజేయాలని అధికారులను కోరాం. ఆరు గ్యారంటీలకు సంబంధించి మంత్రివర్గ భేటీలో సుదీర్ఘంగా చర్చించాం. ప్రతి గ్యారంటీ విషయంలో సుదీర్ఘంగా చర్చ జరుగుతుంది. అందులో భాగంగా తొలుత రెండు గ్యారంటీలను అమలు చేయాలని నిర్ణయించాం. శు క్రవారం ఆయా శాఖల అధికారులతో చర్చించి 9వ తేదీన వాటిని అమలు చేసే కార్యక్రమం చేపడతాం. దీనికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



**డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు**

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా, సాగుకు 24 గంటల కరెంటు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షిస్తారు. గత తొమ్మిదేళ్లుగా విద్యుత్‌కు సంబంధించి ప్రణాళికా బద్ధంగా వ్యవహరించలేదు. గత ప్రభుత్వం అనేక తప్పిదాలకు పాల్పడింది. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పై సమీక్షించాం. డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. 9న కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, ప్రొటెం స్పీకర్ ఎన్నిక ఉంటుంది. ప్రొటెం స్పీకరును గవర్నర్ నియమించిన తర్వాత వారి చేతుల మీదుగా ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం ఉంటుంది. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ఆయా జిల్లాలకు సంబంధించిన మంత్రులు పరిశీలిస్తారు. రైతులకు పెట్టుబడి సాయంపై

కేబినెట్లో చర్చించాం. అన్ని వివరాలు ఇవ్వాలని ఆర్థికశాఖ అధికారులను ఆదేశించాం. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల విషయమై క్యాబినెట్ లో చర్చించామని, అధికారుల నుంచి పూర్తి వివరాలు అందాక నిర్ణయం తీసుకుంటామని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని సీఎస్ ప్రారంభిస్తారని చెప్పారు.

# రైతుల వెన్నువిరుస్తున్న, విపత్తులు!

మారుతున్న వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగ మనగడకే ముప్పు తెస్తున్నాయి.అసలు వాయుగుండాలు, తుఫానులు ఏ రూపంలో విరుచుకు పడుతాయో వాతావరణ శాస్త్రజ్ఞులకే అంచనాలు అందడం లేదు. భూగోళం వేడెక్కుతున్న కారణంగానే ఒక వైపు కరువు కాటకాలు, మరోవైపు తుఫానులు, వరదలు ముంచెత్తి అన్నదాతల వెన్నువిరుస్తున్నాయి. భూతాపం తాలుకా పర్యవసనాలు, ప్రధానంగా వ్యవసాయానికి, రైతు మనుగడకి పెనుశాపంగా పరిణమిస్తున్నాయి. కోనేళ్ళుగా వర్షపాత సరళిని విశ్లేషిస్తే సాదారణ స్థాయి వానలు తగ్గి అతిభారీ వర్షాలు పెరిగిపోతున్న విషయం మన కళ్ళకు కడుతుంది. విత్తనం వేసే వేళ కరువు, కోతకు వచ్చిన వేళ కుండపోత వర్షాలతో అన్నదాతని హతమారుస్తున్నాయి. దేశ జనాభాలో మూడింటా రెండు వంతులకు జీననాదారమైన వ్యవసాయరంగం నడి నెత్తిన ఎల్‌నినో పెను సవాల్ విసురుతుంది.ఇది ప్రధానంగా అన్నదాతలపై పగ తీర్చుకుంటూ రైతుల జీవనాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా రైతుల కోసం విపత్తుల ఎదుర్కోవదానికి ప్రత్యేకంగా జాతీయ సమగ్ర విధాన మన్నదే లేకపోవడం విచారకరం. అట్లాగే రాష్ట్రానికి పొడవైన తీరప్రాంతం వుండటం ఎంత ప్రయోజనకరమో, ఏటా విరుచుకుపడే తుఫానులు వల్ల అంతే నష్టం జరుగుతుంది. ఒక్కో ఏడాది అయితే మూడు, నాలుగు తుఫానులు విరుచుకు పడి ఆంధ్రప్రదేశ్ రైతాంగ వెన్ను విరుస్తున్నాయి. లక్షలాది,రైతుల, ప్రజల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్నాయి. వేలకోట్ల ఆస్తినష్టం జరుగుతుంది. ప్రధానంగా తుఫానుల దాటికి రైతులు సర్వం కోల్పోయి కోలుకోలేకుండా పోతున్నారు. ఫలసాయం చేతికందే దశలో విపత్తుల విధ్వంసానికి రైతుల కష్టార్జితం పొలాల్లో కుళ్ళిపోవడం విచారకం, పకృతి వైపరిత్యాలను నిలువరించడం సాధ్యం కాదు,కాని వాటిని ఎదుర్కోవడానికి వ్యూహప్రణాళికలు,సన్నద్ధత తక్షణ అవసరం.మొన్నటి వరకు కరువుతో అల్లాడిన రాష్ట్రం నేడు జలప్రళయంతో తల్లడిల్లుతున్నది.

బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడొచ్చని, అది తీవ్ర రూపం దాల్చే ప్రమాదం లేకపోలేదని వాతావరణ శాఖ కిందటి నెలలో 23వ తేదీనే హెచ్చరించింది. అయినా, జగన్ రెడ్డి ప్రభుత్వం వాతావరణ హెచ్చరికలు ఖాతర్ చేయలేదు. తుపాను పై ముఖ్యమంత్రి సమీక్ష చెయ్యలేదు,రైతులను అప్రమత్తం చెయ్యలేదు, ప్రభుత్వం తుపాను ఎదుర్కోవడానికి సన్నద్ధత చూపలేదు. ఆ ఫలితంగా ముంచు కొచ్చిన భీకర మిచౌంగ్ తుఫాన్ దాటికి ఆంధ్రప్రదేశ్ చిగురుటాకులా వణికింది. మిచౌంగ్ తుపాను రైతాంగాన్ని నిలువునా ముంచేసింది. కుండపోత వానలకు ఈదురుగాలులు తోడవ్వటంతో లక్షల ఎకరాల్లో కోతకొచ్చిన వరిపంట నేల వాలిపోయి నీళ్ళల్లో తెలియాడుతుంది.పంట పొలాల్లో నీరు బయటకు పోక కోత కోసిన వరి పొలాల్లో పనలు నీళ్ళలో నానుతున్నాయి.వరిసాగు చేసిన రైతులకు పంట చేతికి అందే పరిస్థితి కానరాక కన్నీరుమున్నీరు అవుతున్నారు. వరి పంట తడిచి నీళ్ళలో నానటంతో ధాన్యం మొలకెత్తుతూ రంగు మారే ప్రమాదం ఏర్పడింది. ఈ ఏడాది ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులపై మిచౌంగ్ తుపాను విరుచుకు పడటంతో మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారింది. మిచౌంగ్ తుపాను ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో రూ.7 వేల కోట్ల విలువైన పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం. కృష్ణా,గుంటూరు,బాపట్ల జిల్లాల పరిధి లోనే 3 లక్షల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది.కోత దశలో ఉన్న వరి తీవ్రంగా దెబ్బతింది. 90శాతం పంట నేలవాలింది.టార్పాలిన్లు కప్పి ఆరబెట్టిన, కల్లాల్లో ఉన్న ధాన్యం కిందకు నీరు చేరింది. దీంతో రంగుమారి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్నిచోట్ల తేమ కారణంగా ధాన్యం దెబ్బతిన్నది .ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప.గో, తూ.గో జిల్లాల్లో అధికశాతం వరి పంట కోత దశలో కుప్పలపైన ఉన్నది. శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం, విజయనగరం, ప్రకాశం, అనకాపల్లి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోనూ వరిపంట నీళ్లలో తెలియాడుతున్నది. ప్రకాశం జిల్లాలో పొగాకు, మిర్చి, వరి, శనగ పంటలు నీట మునిగాయి.ఆరబెట్టిన మిరప కూడా తడిచింది. అన్నమయ్య, కడప జిల్లాల్లో అరటి, బొప్పాయి తోటలు ధ్వంసం అయ్యాయి. వ్యవసాయ, కడప జిల్లాలో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 8 జిల్లాల్లో 60 మండలాల్లో తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వరి పంటకు అపార నష్టం జరిగింది. వరదలకు గ్రామాల్లో ఇండ్లన్ని జలమయమై సకలం నీటమునిగి జనం ఆకలితో అలమటిస్తున్నారు ప్రజలు. ఒక వైపు చలి, మరో వైపు వానలతో పసిపిల్లలు, వృద్ధుల పడిన బాధలు వర్ణనాతీతం. ఆగమేఘాల మీద సహాయక చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తుపాన్ బాధితుల పరిస్థితి దయనీయంగా వుంది. కనీసం పునరావాస కేంద్రాల్లో భోజనం, త్రాగు నీరు, వసతి సదుపాయాలను ఏర్పాటు చేయడంలోను చేతులెత్తే సింది ప్రభుత్వం.ముంపు బాధితులకు పునరావాసం, ఆహారం సరిగా ఏర్పాటు చేయలేదు. ఇంటికో భోజనం పొట్లం ఇచ్చి సరిపెట్టుకో మనడం దుర్మార్గం బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంలో నిర్లక్ష్యం చూపారు.పెద్ద ఎత్తున వీచిన గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డి గ్రామాల్లో గాఢాంధకారం అలుముకుంది. నిస్సహాయ స్థితిలో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా నిలబడటం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత. కానీ ప్రభుత్వం తన భాధ్యతను విస్మరించింది. భీకరమైన తుఫాన్ దెబ్బకు విల విల్లాడుతున్నరాష్ట్రానికి కేంద్రమూ ఉదారంగా సాయం చేసి ఆదుకోవాలి. గతంలో వలే కేంద్ర ప్రభుత్వం అరకొర సాయం చేసి చేతులు దులుపుకోకుండా రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవడానికి ముందుకు రావాలి. ఉత్తిత్తి బటన్లు నొక్కి మాయచేయడానికి అలవాటు పడిన ముఖ్యమంత్రి తుపాను బాధితులను ఆదుకొంటారు అనుకోవడం అత్యాశే అవుతుంది.

వారం రోజుల ముందు నుంచే తుఫానుపై హెచ్చరికలు జారీ చేసినా ప్రజలను అప్రమత్తం చేయడంలోనియం జగన్ రెడ్డి విఫలమయ్యారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి వచ్చింది.రైతులకు అవసరమైన టార్పాలిన్లు గోనె సంచులు పంపిణీ చేయలేదు. ఈ విపత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతు కష్టాన్ని వరదపాలు చేశారు. విపత్తుల కారణంగా రైతులు ఏటా 40% మేరకు పంటలు నష్టపోతున్నట్లు సమాచారం. పంటల భీమా పథకం రైతు ప్రయోజనాల కన్నా భీమా కంపెనీలకే ఎక్కువ ప్రయోజకరంగా తయారైంది. భీమా వర్తించడానికి సవా లక్ష కోరీలు పెడుతున్నారు. ప్రీమియం చెల్లిస్తున్న రైతుల్లో సగం మంది కూడా పరిహారం పొందటం లేదని సమాచారం. రైతులు నష్టపోతున్న పరిస్థితి లోకమంత కనిపిస్తున్నా భీమా కంపెనీలకు మాత్రం పంటల నష్టం కనిపించదు. పైగా పరిహారం చెల్లించాల్సినంత నష్టం జరగలేదు అంటూ అధికారులు నివేదికలు ఇస్తున్నారు.ఖరీఫ్ ముగిసి రెండు నెలలు గడిచింది. అయినా రాష్ట్ర రైతులకు పంటల భీమా అమలవుతుందో లేదో కూడా తెలియని పరిస్థితి. ప్రతి ఎకరా పంటకు ఉచితంగా బీమా కల్పిస్తున్నామని,వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీలకు ఉంచామని ,ఏ రైతు పంటకు ఎంత ఇన్సూరెన్స్ బీమా చేశారనేది ఎవరికీ తెలియని పరిస్థితి. మిచౌంగ్‌తో నిండా మునిగామని ఒక వైపు రైతులు కన్నీరు మున్నీరు అవుతుంటే కేంద్ర పంటల బీమా పోర్టల్ లో రాష్ట్ర వివరాలే లేవు. ఈ -క్రాప్ ,ఈ కేవైసి చేసిన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం ఉచిత పంటల బీమా అమలవుతుందని వ్యవసాయ శాఖ చెబుతున్నా దానిపై స్పష్టత లేదు.కేంద్రప్రభుత్వ పంటల బీమా పోర్టల్‌లో 19 రాష్ట్రాలకు సంభందించిన వివరాలు ఉన్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్ గణాంకాలను పరిశీలిస్తే (పీ ఎం ఎఫ్ బీ వై) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద మూడు జిల్లాలు 16 మంది రైతులు, 0.04 హెక్టార్ల విస్తీర్ణానికి మాత్రమే బీమా ఉన్నట్లు కన్పిస్తోంది. ఇక వాతావరణ ఆధారిత బీమాలో ఆంధ్రప్రదేశ్ పేరే లేదు.ఇది రైతుల్లో గందరగోళం సృష్టిస్తుంది. రాష్ట్రంలో సాగుచేసిన ప్రతి ఎకరాకు ఉచిత పంటల బీమా అమలు చేస్తామని జగన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. తీరా ఆచరణకు వచ్చే సరికి నోటి ఫైడ్ పంటలకే అంటూ సాకులు చెబుతూ చేతులెత్తేసింది. ప్రకృతి విపత్తు కారణంగా సర్వస్వాన్ని కోల్పోయిన రైతులను పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా నిలవాలి. నష్టాలకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగాఅందించాలి. రైతుల వద్ద ధాన్యం ఏ స్థితిలో ఉన్నా భేషరతుగా కొనుగోలు చేసి ఆదుకోవాలి. తేమ శాతం ఎక్కువగా ఉందనో, ఇతర నాణ్యత ప్రమాణాల పేరు చెప్పో మీనమేషాలు లెక్కించకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి. లెక్కలు తేలిన తరువాత పూర్తిస్థాయి పరిహారం అందచేయాలి.రాజకీయ ప్రయోజనాలు, లేదా వ్యక్తిగత ప్రతిష్టలకు పోవడం గాకుండా రైతు ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం వ్యవహరించాలి.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**సమస్యల పరిష్కారానికి ఈ నెల 27 నుంచి సమ్మె చెడతాం**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు**



విజయవాడ (చైతన్యరథం): మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎన్ టీయూసీ నేత పరుచూరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30ని సవరించి స్కిల్డ్, అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వారీగా వేతనాలు పెంచాలన్నారు. డ్రైవర్లకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు, స్కూల్ స్వీపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందించాలని కోరారు. గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏవి రమణ, శంకరావు, మధు, ఆశుల రంగనాయకులు, ఉదయ్ కుమార్లతో కలిసి పరుచూరి ప్రసాద్ మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు అందించాలని, కరోనా విపత్తులో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం అందించాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవులతో పాటు జీపీఎఫ్ ఖాతాలు తెరవాలన్నారు. టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.30 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించాలని తదితర డిమాండ్లపై డిసెంబర్ 27 నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు పరుచూరి ప్రసాద్ తెలిపారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: మాజీ మంత్రి ఆనందబాబు



భట్టిప్రోలు చైతన్యరథం: మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు శుక్రవారం అమర్తలూరు మండలంలో జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు భట్టిప్రోలు మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఆవరణలో భట్టిప్రోలు మండల నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు పర్యటన సన్నాహక సమావేశంలో పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించడానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేమూరు నియోజకవర్గం అమర్తలూరు మండలం కూచిపూడి నుండి పెదపూడి, అమర్తలూరు, గోవాడ గ్రామాలలోని పంట పొలాలను పరిశీలిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని చంద్రబాబుకు ఘనస్వాగతం పలకాలని ఆనందబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు, యడ్ల జయసీలరావు, యర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, సయ్యద్ సిరాజుద్దిన్,కంభం సుధీర్,ఇంతియాజ్, వలి, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి: కోండ్రు

రాజాం చైతన్యరథం: మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోండ్రు మురళీ మోహన్ డిమాండ్ చేశారు. రాజాం మండలం బొద్దాం గ్రామంలో గురువారం తుఫాన్ ప్రభావంతో దెబ్బతిని నెలకు వొరిగిన వరి పంట పొలాలను కోండ్రు పరిశిలించారు.అనంతరం రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాజాం మండలం బొద్దాం గ్రామంలో తుఫాను ప్రభావంతో పంటలు నీట మునిగి, గాలులకు నేలవాలి, కోతకు గురైన పంటలు పూర్తిగా తడిచి ముద్దయ్యి, రైతులు పూర్తిగా నష్టపోయారు అని కోండ్రు విచారం వ్యక్తం చేశారు. అన్నదాతలపై తుఫాను నీళ్ళు చల్లిందన్నారు. తుఫాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శించిందని అసహనం వ్యక్తం చేశారు. అధికార యంత్రాం గం దెబ్బతిన్న వరి. మొక్కజొన్నలను, రైతుల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఎకరానికి 30 నుండి 35వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి.



చేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బ తినడంతో రైతులు మున్నీరు అవుతున్నారన్నారు.

విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించాం అని కోండ్రు అన్నారు. హుద్ హుద్ సమయంలో జీవో నెంబర్ 9 ద్వారా, తిత్లి తుఫాన్ సమయంలో జీవో నెంబర్ 14 ద్వారా నష్ట పరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డాం అని కోండ్రు గుర్తుచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా ఉదారంగా వ్యవహరించాలని కోండ్రు ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట నష్టం అధికం



- మిచౌంగ్ తుపాను రైతు కంట కన్నీటిని మిగిల్చిందని ఆవేదన
- రెండు రోజులు గడిచిన ఒక్క అధికారి, నాయకుడు క్షేత్రస్థాయి పర్యటన చేయకపోవడం దారుణం
- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరు (చైతన్యరథం): చేతికొచ్చే పంటను మిచౌంగ్ తుఫాన్ మింగేసింది. నిన్నటి వరకు పచ్చగా ఎదిగిన పంట నేడు నీట మునిగి రైతు కంట కన్నీటిని మిగిల్చిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇంతటి పంట నష్టం జరిగిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మండిపడ్డారు. ఆపద ముంచుకొస్తుందని తెలిసి కూడా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఈరోజు రైతులు ఎంతో నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మిచౌంగ్ తుఫాన్‌తో జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పర్యటించారు. దెబ్బతిన్న పంటను స్వయంగా పరిశీలించారు. నీటమునిగిన వరి పంటను చూసి చలించిన ఆయన పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరగడం బాధాకరమన్నారు. తుపాను హెచ్చరికలు ఉన్నప్పటికి ప్రభుత్వం మొద్దనిద్రపోయిందని ఫలితంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జూన్, జూలై మాసాల్లోనే కాలువల ద్వారా నీరు ఇచ్చి ఉంటే రైతులు ముందుగానే పంట వేసేవారని, దీంతో సకాలంలో పంట చేతికొచ్చేదన్నారు. వ్యవసాయానిక ఎంతో కీలకమైన జూన్, జూలై మాసాల్లో ప్రభుత్వం ఇరిగేషన్ కాలువలను, డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టలేదన్నారు. దీంతో నేడు తుపాను కారణంగా కురిసిన వర్షపు నీరు పొలం నుంచి బయటకు వెళ్లే సౌకర్యం లేక రోజులు తరబడి నీళ్లలోనే పంట మునిగిపోతుందని ఇది మరింత ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. తుపాను ఒకవైపు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు తీరని నష్టం వాటిలిందన్నారు. తుపాను బాధిత ప్రాంతాల్లో పర్యటించాల్సిన ప్రభుత్వాధికారులు, మంత్రులు ఇంత వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని నమోదు చేయకపోవడం దుర్మార్గమన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని నరేంద్ర డిమాండ్ చేశారు. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. వైసీపీ పాలనలో రైతాంగం, వ్యవసాయం అంటే ఆలోచించే పరిస్థితులు వచ్చాయని, తుపాను వచ్చి పంటలు నష్టపోతే పలకరించే నాథుడు లేకపోవడం దారుణమన్నారు. కౌలు రైతుల్ని అసలు పట్టించుకునే పరిస్థితులే లేవని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి అండగా ఉండకుండా రైతుకి రాజకీయం.. కులం అంటగడుతుందని నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు దగా కేంద్రాలుగా మారాయని, రైతు భరోసా కేంద్రంలో పనిచేసే సిబ్బంది సైతం దెబ్బతిన్న పంటలను నమోదు చేయడకపోవడం దుర్మార్గమన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.40000 ఇవ్వాలని ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టాలలో ఉన్న ప్రజలను పరామర్శించే తీరిక జగన్ కు లేదా?

- తుపాను సహాయక చర్యల్లో జగన్ ప్రభుత్వం విఫలం



మైలవరం (చైతన్యరథం): మిచౌంగ్ తుపాన్ సహాయక చర్యల్లో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఇబ్బందులు పట్టించుకునే నాథుడే లేదని తెలుగుదేశం నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాధితులకు వసతి, భోజనం ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఎందుకన్నారు. హుద్ హుద్ లాంటి మహాప్రళయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్ హుద్, తితిలీ తుపాను వల్ల బాధితులకు నాటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పరిహారాన్ని జగన్ సర్కార్ తగ్గించడం దుర్మార్గమన్నారు. కష్టాలలో ఉన్న ప్రజలను పరామర్శించే తీరిక లేని సీఎం జగన్ తాడేపల్లిలో పబ్జీ ఆడుకుంటున్నారని దేవినేని ఉమ ఎద్దేవా చేశారు.

# అన్నదాతకు అపార నష్టం



- యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాలి
- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్

అద్దంకి (చైతన్యరథం): ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులు తీవ్ర నష్టపోయారని, చేతికి అందివచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం జె.పంగులూరు మండలంలోని జనకవరం, కొండమూరు, చందలూరు గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న, పొగాకు, శనగ పంట పొలాలను పరిశీలించారు, జిల్లా వ్యవసాయ అధికారితో చరవాణీలో మాట్లాడుతూ... అద్దంకి నియోజకవర్గంలో మిర్చి, శనగ, మినుము, మొక్కజొన్న తదితర ఉద్యానవన, వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పంట నష్టగణన త్వరితగతిన చేపట్టాలన్నారు. దెబ్బతిన్న ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించాలని, కౌలు రైతుల పేరు మీదే ఈ-క్రాప్ నమోదు చేసి వారికే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించిన రైతుని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం నట్టేట ముంచిందని చేతికి అందిన పంటను కాపాడుకునేందుకు కనీసం సహాయం చేయాలన్న ఆలోచన చేయని ప్రభుత్వం ఉండి ఏం ప్రయోజనమని ఆగ్రహం వ్యక్తంచేశారు. మిరప,మినుము పంటలు తుఫాన్ కు ముందు పూత నుంచి కాయ ఏర్పడిన దశలో ఉన్నాయని ఈ దశలో నీటిని తట్టుకోవడం కష్టంగా ఉంటుందని పొలంలో నీరు నిలిచి ఉంటే పంటకు నష్టం కలుగుతుంది, ప్రస్తుతం పొలాల్లో నీరు నిలిచి ఉంది మొక్కజొన్న కొన్ని ప్రాంతాల్లో ఎండు దశలో, మరికొన్ని ప్రాంతాల్లో ఎదుగుతున్న దశలో ఉంది వర్షం కారణంగా మొక్కలు దాదాపుగా నేలకొరిగాయి, మిర్చి పంటకు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతుకు కన్నీరే మిగిలిందని తక్షణమే ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## రంగు మారిన, మొలకలొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

- తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి
- టీడీపీ నాయకులు నులుకుర్తి, డా. చప్పిడి



కరప, (చైతన్యరథం) : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట మిచౌంగ్ తుఫాన్ పాలు అయ్యిందని, నీటిలో నానిన ప్రతి గింజను నిబంధనలు పక్కనబెట్టి రంగు మారిన మొలకలొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులకు నష్టపరి హారం సకాలంలో అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర వైద్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు డిమాండ్ చేశారు. మండలంలోని యండమూరు, వద్దిపాలెం, వేళంగి గ్రామాల్లోని నీట మునిగిన వరి పంట, పనలు, మొలకలొచ్చిన దాన్యం రాశులను క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారు. కళ్లాల్లో నిల్వ చేసిన ధాన్యం కూడా తడిసి మొలకలు వస్తున్నాయని పలివెల నాగరాజు అనే రైతు వారికు చూపించారు. మోకాళ్లలోతు నీళ్లలో మునిగి కోయకుండా ఉన్న వరిపంటను పొలంలోదిగి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి, టీడీపీ సీనియర్ నాయకులు డా.చప్పిడి మాట్లాడుతూ, పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు తక్షణమే ప్రభుత్వం పంట నష్టం వివరాలను నమోదు చేయాలన్నారు.వ్యవసాయ అధికారులు యుద్ధప్రాతిపదికన అంచనాలను రూపొందించాలని, నష్టపోయిన రైతుకు ఎకరానికి 30వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం సకాలంలో అందించాలని వారు డిమాండ్ చేశారు. 17కన్న ఎక్కువ తేమ శాతం ఉందని ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో వాటిని ఆరబెట్టిన రైతులు భారీ వర్షాలకు ఎండ బెట్టిన ధాన్యం తడిచిపోవటంతో తీవ్రంగా నష్టపోయారన్నా రు. తేమ శాతం ఆంక్షలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో యండమూరు వార్డు మెంబర్ మేడిశెట్టి పాండురంగ, పలివెల నాగరాజు, కురుపూడి కృష్ణ, పలివెల నాగేశ్వరరావు, కాశా మసేను, రాయుడు శ్రీను, సర్వసుద్ది ఏడుకొండలు, వనుం రాంబాబు, కాజులూరు శివరామకృష్ణ, శీరం సత్తిబాబు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ గారి విగ్రహం ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య

- రాబోయే రోజులో టీడీపీ విజయము సాధిస్తుందని జీర్ణించుకోలేక ఈ చర్య
- బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల మండలం భర్తీపూడి గ్రామంలోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహాన్ని వైసిపి కి చెందిన కొంత మంది ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే కోన రఘుపతి దీనికి నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రశాంతమైన సంస్కృతికి అలవాటు పడిన భర్తీపూడి లాంటి గ్రామాల్లో ఇటువంటి చర్యలను ప్రోత్సహించి ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చేసే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఇటువంటి పనికిమాలిన రాజకీయాలు చేసి పబ్బం గడుపుకోవాలని చేసే ప్రయత్నం వైసిపి నాయకులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తుఫాన్ నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం సాయం చేయడం చేతకాక ఆ విషయం ప్రక్కదారి పట్టించేందుకు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు .అనంతరం అప్పికట్ల సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. గుంటూరు, చీరాల వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను పరామర్శించి భరోసా ఇచ్చిన బొడ్డు



- కోరుకొండ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలు పరిశీలన

రాజానగరం (చైతన్యరథం): నియోజకవర్గం కోరుకొండ గ్రామంలో ముంపునకు గురైన పంట పొలాలు,ముంపు ప్రాంతాలను నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలను, నేలకు ఒరిగిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లా డుతూ.. అకాల వర్షాలు వలన పంట పొలాలు నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. పంట నష్టం అంచనాలో జాప్యం లేకుండా పారదర్శకంగా అధికారులు వ్యవహ రించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### కదిరి రైల్వే గేట్ ఫ్లై ఓవర్

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా!

- చాలీచాలని నష్టపరిహారం చెల్లించి ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకునే పరిస్థితి లేదు
- హైకోర్టులో స్టే ఉన్న ఇల్లు కూల్చడం దుర్మార్గమైన చర్య
- అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తాం
- కదిరి రైల్వే గేట్ ఫ్లై ఓవర్ బాధిత కుటుంబాలను కలసిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం పట్టణంలో గల కదిరి రైల్వే గేట్ ఓవర్ బ్రిడ్జి బాధిత కుటుంబాలకు హైకోర్టులో స్టే ఉన్న కూల్చడం దుర్మార్గమైన చర్యగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆర్ అండ్ బీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలో గల కదిరి గేటు వద్ద ఫ్లై ఓవర్ నిర్మిస్తున్న సంగతి మన అందరికీ తెలిసింది, అందులో భాగంగా ఫ్లైఓవర్ బాధిత కుటుంబాలకు చాలీచాలని నష్టపరిహారం చెల్లించి బాధిత కుటుంబాలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బాధిత కుటుంబాల ఇళ్లను కూల్చదానికి ఆర్ అండ్ బీ అధికారులు చేరుకోగా విషయాన్ని తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు పరిటాల శ్రీరామ్ హుటాహుటిన అక్కడికి వెళ్లి ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడి కోర్టు స్టే ఉన్నా కూడా కూల్చడం సరైన పద్ధతి కాదని, అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం మంచిది కాదని అధికారులతో అన్నారు. వెంటనే సంబంధిత ఆర్.అండ్.బి ఈఈతో పరిటాల శ్రీరామ్ మాట్లాడి తక్షణమే ఇల్లు కూల్చడం నిలుపుదల చేయాలని కోరగా అందుకు స్పందించిన అధికారులు ఇళ్లను కూల్చకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే ఇల్లు కూల్చడం, చెట్లు నరకడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని వెంటనే ఈ పద్ధతులు ప్రతి ఒక్కరు మార్చుకోవాలని ముఖ్యంగా అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను పాటిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని పరిటాల శ్రీరామ్ అధికారులను ఉద్దేశించి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కదిరి రైల్వే గేట్ ఫ్లై ఓవర్ బాధిత కుటుంబాలకు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించేంతవరకు బాధితుల ఇండ్లు తొలగించడం జరగదని, బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వానికి ఆటల రిజిస్ట్రేషన్ మీద ఉన్న శ్రద్ధ సహాయచర్యల పైన లేదు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం) : మిచౌంగ్ తీవ్ర తుఫాను ప్రమాదం ఉందంటూ వారం ముందే వాతావరణ శాఖ హెచ్చరించినా ఈ ప్రభుత్వం సహాయచర్యల్లో విఫలమైందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ అన్నారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేయాల్సింది పోయి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆడుకుందాం రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి వినియోగించడం శోచనీయమని ఆయన అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని, వేలమంది నిరాశ్రయులయిన రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం తాడేపల్లి రాజప్రసాదం నుంచి బయటకు రావడం లేదన్నారు. బాధితులకు కనీస వసతి కల్పించ లేదు. మంచినీళ్లు, ఆహారం కూడా ఇవ్వలేని ఈ ప్రభుత్వం అవసరమా?ఈ ప్రభుత్వానికి రాజకీయ లబ్ధి తప్ప, ప్రజా అవసరాలు పై శ్రద్ధ లేదు. సహాయచర్యల ఏర్పాట్లు లేవు, వర్షం పడేవరకు ధ్యానం కొనుగోలుకు ఆదేశాలు లేవు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ఆడంబరంగా జగన్ మోహన్ రెడ్డి నొక్కిన రైతు భరోసా బటన్ నేటికీ రైతుల ఖాతాలో జమ కాలేదు, కరువే లేదంటూ కరువు సాయం ఎగొట్టిన వైసీపీ ప్రభుత్వం. విత్తు నాటిన నుండి వర్షాభావ పరిస్థితుల్లో రైతు తడులు అందించుకుంటూ కాపాడు కున్న పంట తుఫాను ప్రభావం తో లక్షల ఎకరాల పంట దెబ్బ తింది, దెబ్బతిన్న పంటలను అంచనాలు సిద్ధం చేసి రైతులను ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రాల్లో సహాయచర్యలు చేపట్టి, విద్యుత్ పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. హుద్ హుద్, తిత్లి సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పరిహారాన్ని నేడు తగ్గించడం బాధితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందన్నారు. తక్షణమే నష్టపోయిన పంటలకు, ఆస్తులకు, పశుసంపదకు తెలుగుదేశం పార్టీ గతంలో ఇచ్చిన, నేడు చంద్రబాబు నాయుడు చెప్పిన పరిహారం చెల్లించాలని గన్నే డిమాండ్ చేశారు.

## కర్షకుడి కన్నీరు పట్టదా?

- రెక్కల కష్టం నీళ్లలో నానిపోతుంటే చలించరా?
- రైతన్నలారా.. మీకు తోడుగా నేనున్నానంటూ వర్ల కుమార్ రాజా భరోసా



పామర్రు (చైతన్యరథం): వర్షం కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట మొత్తం తడిచిపోయి రైతు ఆవేదనతో కన్నీరు పెడుతుంటే ప్రభుత్వ పెద్దలకు కనిపించడం లేదా అని పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. కనీసం గోనె సంచులివ్వకుండా, పంట వర్షంలో తడవకుండా కప్పేందుకు పట్టాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోందంటూ మండిపడ్డారు. తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడు గ్రామంలో నీట మునిగిన పంటచేలను పరిశీలించారు. రోడ్లపై, కళ్లాల్లో ఉంచిన ధాన్యం తడిచిపోవడానికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణం అన్నారు. చేతికొచ్చే దశలో పంట తడిచిపోయి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా తేమ పేరుతో వేధించడం వలనే రైతులు ఈ రోజు ఇలాంటి దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తోందని వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ సీతారాంబాబు, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్, గ్రామ ఉపసర్పంచ్ శంకర్ , పంచాయతీ మెంబెర్ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం మధు బాబు ,సత్యనారాయణ, నాగభూషణం, సన్నాల ప్రసాద్ , శ్రీధర్, పాండురంగారావు, గుర్రాల వెంకటేశ్వరావు , కంభం లక్ష్మణరావు,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట (చైతన్యరథం): నియోజకవర్గంలో జామి మండలం, జామి పంచాయితీ పరిధిలో గల అప్పన్నపాలెం గ్రామంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరి పంట పొలాలు నష్టం జరిగిన ప్రాంతాలలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పర్యటించి పంట నష్ట తీవ్రతను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ఆమె ధైర్యం చెప్పడం జరిగింది. నష్టపోయిన రైతులు కన్నీరు పెట్టుకొని లలిత కుమారి ముందు తమ గోడును విన్నవించుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడిన ఆమె ప్రతి ఒక్క గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఎకరాకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం తుఫాన్ తాకిడికి ముందస్తు సహాయక చర్యలు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పినప్పటికీ కేవలం జగన్ అసమర్థత వలన జరగవలసిన నష్టం ప్రతీ ఒక్క రైతుకు అన్యాయం జరిగిపోయిందని అమె ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ తీరం దాటినప్పటికీ రాష్ట్రంలో అన్నదాతల కన్నీరు దాటలేదని ఆమె అన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు ప్రతీ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా సర్వే చేసి నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జామి మండల మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, జామి మండల ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం!

- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



గుంతకల్లు (చైతన్యరథం): పామిడి పట్టణం 20వ వార్డు సందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ప్రజా సమావేశం ద్వారా సంక్షేమ పథకాలు వివరించి బాండు పేపర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్నీ మరచి దుర్మార్గపాలన సాగుస్తున్నరని, సామాన్యుడు జీవించలేని విధంగా అధిక ధరలు పెంచేసి దోచుకుంటున్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాస్తున్నారని, ఏ తప్పు చేయని చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి రిమాండ్ కు పంపి అనారోగ్యంపాలు చేశారన్నారు ,జగన్ రెడ్డి రాక్షసపాలనకు చరమగీతం పాడాలని, టీడీపీ అధికారంలోకి వస్తే రైతుకు 20వేలు సాయం,18సం నిండిన మహిళలకు 1500, మంచి నీటి కొళాయి, ప్రతివిద్యార్థికి 15000వేలు, 3ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏర్పాటు అందించే సంక్షేమ పథకాలు వివరించారు, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని చంద్రబాబు ముఖ్యమంత్రి చేసుకువాలన్నారు...ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మి నారాయణ రెడ్డి,గౌస్ పీరా జింకల రామకృష్ణ, వడ్డే శివకుమార్, బొమ్మ మోహన్ కృష్ణ,కుమార్,వెంకట రమణ,సూరి,మాలిక్ భాషా,బోయ శివ,రాజేంద్ర,చీమల రాము,మస్తాన్, దాదా, వెల్డింగ్ బాబా,దూదు, రామాంజనేయులు,శ్రీనివాసులు, హనుమంతు, ఫజులు, రాయల్ వెంకటేష్ మరియు పామిడి పట్టణం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమ పథకాల పేరుతో విచ్చలవిడి దోపిడీ

- మండిపడ్డ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్



**విశాఖ (చైతన్యరథం):** రాష్ట్ర ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలైన సొమ్మునే సంక్షేమ పథకాల పేరు చెప్పి విచ్చలవిడిగా ప్రభుత్వం దోపిడి చేస్తుందని, 10 రూపాయాలు సంక్షేమానికి ఖర్చు చేసి 90 రూపాయాలు దోచుకుంటున్నారని, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ విమర్శించారు. శుక్రవారం విశాఖ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నజీర్ మాట్లాడుతూ మిగ్జాం తుపానుపై అప్రమత్తం చేయడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమ య్యిందని విమర్శించారు. తుపాను బాధిత ప్రజలకు తక్షణ అవసరమైన ఆహారం, నీళ్లు, పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,తుఫానుతో చేతికొచ్చిన పంట నీటి పాలై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తుపాను వస్తుందని పది రోజుల కిందటే వాతావరణ శాఖ ప్రకటించినా జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందని, ప్రజలు తుఫానుతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి పాలస్ వదలటంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైల్వే జోన్‌కు స్థలం కేటాయించలేదని పార్లమెంట్ లో ఎంపీ రామ్మోహన్ నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వే మంత్రి సమాధానం చెప్పారన్నారు. పోలవరం ప్రాజెక్ట్,రైల్వే జోన్ తదితర విషయాల్లో ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. రుషికొండలో దాదాపు నాలుగువందల ఏభై కోట్ల ప్రజాధనంతో విలాసవంతమైన భవంతి నిర్మించుకోవడంపై ఉన్న శ్రద్ధ రైల్వే జోన్ కు స్థలం కేటాయించడంపై లేదన్నారు. రైల్వే జోన్ కు స్థలం కేటాయించినట్లైతే ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరేదని, వేలాదిమంది ఉత్తరాంధ్ర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. ఉత్తరాంధ్రను సర్వనాశనంచేసి, ఉత్తరాంధ్ర ప్రజలకు మాయమాటలతో మోసగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అరేబియా సముద్రంలో కలపవలసిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించి రాబోయ్యే ఎన్నికల్లో వైసీపీ కి బుద్ధి చెప్పాలని నజీర్ కోరారు. మీడియా సమావేశంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ మైనారిటీ అధ్యక్ష,కార్యదర్శులు రహంతుల్లా, గౌస్ పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో కోటి మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం

- మట్టి శివలింగాల తయారీ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల నవీన్ దంపతులు



**జగ్గంపేట (చైతన్యరథం) :** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ, నిర్ణయించ తలపెట్టారు. డిసెంబర్ 7వ తేదీ గురువారం వేదపండితుల ముహూర్తం ప్రకారం 8:30 మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం జ్యోతుల నెహ్రూ,మణి దంపతులు, జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మట్టి శివలింగాల తయారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నామని ఈ మట్టి శివలింగాల తయారీలో యావన్మంది భక్తులు ప్రతిరోజు పాల్గొని కోటి మట్టి శివలింగాల తయారీలో భాగస్వాములై ఆ పరమశివుడి కృపకు పాత్రులు అవుతారని ఈ దైవ కార్యక్రమానికి మట్టి శివలింగాల తయారీకి మీ అందరి సహాయ సహకారాలు కావాలని జ్యోతుల నెహ్రూ కోరారు.

# విద్యార్థులకు మేనమామ అవుతానని చెప్పి కంసమామైన జగన్



- హిందూపురం 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

**హిందూపురం (చైతన్యరథం) :** నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో భాగంగా విద్యార్థులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో హిందూపురం 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే విద్యార్థులందరికి ఎంత ఖర్చైనా భరిస్తానని గొప్పలు చెప్పుకున్నాడు.. మీ పిల్లలు డాక్టర్, ఇంజినీర్ ఇలా ఏది కావాలన్నా చదువుకోమనండి చదివించే పూచి నాదన్నాడు. విద్యార్థులందరికి మేనమామగా ఉండి వారి పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని నాడు ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీలు ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చే సరికి మాట మార్చి, మడమ తిప్పడంతో పాటు కంసమామగా మారి విద్యార్థులను నట్టేట ముంచాడని వారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి చేయకపోగా ఉన్నత చదువులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను సైతం నీరుగార్చారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాణ్యమైన విద్య దొరకక విద్యార్థులందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఒక వైపు పాఠశాలలు మూసివేత, మరో వైపు ఉపాధ్యాయుల కొరత, ఇంకో వైపు పనికి రాని బైజూస్‌తో విద్యా వ్యవస్థను అథమ స్థాయికి చేర్చారు. అందుకే గడిచిన నాలుగున్నరేళ్లల్లో దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారు. దాదాపు 120కి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి జగన్ రెడ్డి హత్యలు కాదా? నీ అబద్ధపు హామీలకు సమాధానం ఉందా అని వారు ప్రశ్నించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతైనా ఉచితంగా చదివిస్తాను. ఉదాహరణకు లక్ష నుంచి లక్షన్నర వరకు అయినా భరిస్తానని అన్నాడు. గత ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ అమలు చేస్తే ఈ ప్రభుత్వం కేవలం 9 లక్షల మందికి మాత్రమే అమలు చేస్తుంది. అది కూడా ఏడాదికి 4 విడతల వారీగా అమలు చేస్తున్నారు. ఇంకా 2 విడతలు బకాయిలు పెట్టారు. ఒక్కో విద్యార్థికి ఏదాదికి రూ. 9 వేలకు మించి ఇవ్వలేదు. పైపెచ్చు పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేశారు. అంతే కాకుండా నాడు నేడు పేరుతో రంగులు కొట్టి రూ.3వేల దోచుకున్నారు. విద్యా కానుకను అడ్డం పెట్టుకొని విద్యార్థులకు ఇచ్చే బూట్లు, స్కూల్ డ్రస్ ల్లోను అవినీతికి పాల్పడ్డారన్నారు. విశ్వవిద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. ప్రతి పథకంలోను మోసపు, అబద్ధపు హామీలతో విద్యార్థులందరికి నమ్మక ద్రోహం చేశారు. అందుకే నేడు ప్రతి ఒక్క విద్యార్థి నిన్ను మేమెందుకు నమ్మాలి జగన్ అని నిలదీస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో జగన్మోహన్ రెడ్డి మీద ఫిర్యాదు చేసేందుకు విద్యార్థి లోకమంతా కదిలి వచ్చింది. ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు కురుబ జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్ర, రాష్ట్ర కార్యదర్శి వినయ్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం అభి, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎమ్.డి.ఎస్ అమన్ , పార్లమెంట్ కార్యదర్శి మూర్తి, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబు తారక్, హిందూపురం పట్టణ అధ్యక్షుడు యుగంధర్, లేపాక్షి మండల అధ్యక్షుడు దావూద్ భాషా , చిలమత్తూరు మండల కార్యదర్శి నందీష్ , సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన జగన్‌రెడ్డి

- ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల నిర్మాణం పూర్తి కాని పరిస్థితి
- పేదలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం
- టిడ్కో గృహాలపై దాదాపు 6 కోట్ల 63 లక్షల ప్రభుత్వ రుణం
- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బడేటి చంటి

**ఏలూరు (చైతన్యరథం):** జగనన్న కాలనీలలో భారీగా ఇళ్లు కడుతుండడం వల్ల అవి ఊళ్ళుగా మారతాయని గొప్పలు చెప్పుకున్న వైసీపీ ప్రజాప్రతినిధులు డ్వాక్రా మహిళలను మోసం చేయడంతో వారు లబోదిబోమంటున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పోణంగిలోని జగనన్న కాలనీని గురువారం ఆయన సందర్శించారు. భారీ వర్షాల కారణంగా కాలనీలో నెలకొన్న పరిస్థితులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ.. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వం పేదలను మోసగించిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల నిర్మాణం పూర్తి కావడం లేదని, కేవలం మొండి గోడలతో దర్శనమిస్తూ, నిర్మాణాలు ముందుకు సాగక పేదలు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత కాంట్రాక్టర్ కు చెల్లించాల్సిన మొత్తాన్ని ముందుగానే చెల్లించారని, ఇప్పుడు అతని ఆచూకీ లేకపోవడంతో లబ్ధిదారులు తాము మోసపోయామని భావించి ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో చిక్కుకున్నారన్నారు. ఏలూరు లో డ్వాక్రా మహిళల నుండి 35 వేల రూపాయలు చొప్పున లక్షలాది రూపాయలు వసూలు చేశారని, అయితే ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం, కాంట్రాక్టర్ జాడ తెలియకపోవడంతో మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారని బడేటి చంటి పేర్కొన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి ప్రజా ప్రతినిధి, కార్పొరేషన్ పాలకులు, అధికారులు కలిసి ఈ మొత్తాలను వసూలు చేశారని, అవి ఎవరి జేబుల్లోకి చేరాయో ఏలూరు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా టిడ్కో గృహాల విషయంలో కూడా ప్రభుత్వం లబ్ధిదారులను దారుణంగా మోసగించిందని ఆయన మండిపడ్డారు. ఏలూరులో దాదాపు 543 మంది లబ్ధిదారులకు చెందిన టిడ్కో గృహాలపై దాదాపు 6 కోట్ల 63 లక్షల రూపాయలను ప్రభుత్వం రుణంగా తీసుకుందని ఆయన వివరించారు. అమాయక లబ్ధిదారులతో టిడ్కో గృహాలను కేటాయించకుండానే వారితో సంతకాలు పెట్టించుకుని వారిని నిలువునా ముంచిందని ఆయన మండిపడ్డారు. తమకు గృహాల కేటాయింపు జరగకుండానే, రుణ మొత్తాలు కట్టాలని బ్యాంకు అధికారులు ఫోన్ చేయడంతో గృహలబ్ధిదారులు లబోదిబోమంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా పేదలను బురిడీ కొట్టించి మోసగించటమే ప్రజా సంక్షేమమా అంటూ ఆయన పాలకులను ప్రశ్నించారు. రెండు మూడు నెలల్లో ఈ రాక్షస ప్రభుత్వం గద్దె దిగుతుందని, అప్పుడు ఈ పేదలకు ఎవరు న్యాయం చేస్తారని ఆయన నిలదీశారు. ఏలూరులో జరిగిన ఈ మోసాలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని బడేటి చంటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ గొంగాడి సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ మద్రవు ధనుంజయ రావు, తేర్లి వెంకన్న మరియు వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయడం సిగ్గుమాలిన చర్య

- దుండగులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి
- గుంటూరు నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్



**గుంటూరు (చైతన్యరథం):** ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయడం ఓ సిగ్గుమాలిన చర్య అని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మండిపడ్డారు. బాపట్ల జిల్లా భర్తీపుడిలో కొందరు దుండగులు ఎన్టీఆర్ విగ్రహాన్ని పగలగొట్టి ఆ మహనీయులను అగౌరపరిచారని అన్నారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం వైసిపి నేతల అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. వాళ్ళు ధ్వంసం చేసింది విగ్రహాన్ని కాదని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకను అని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్టీఆర్‌ను అడుగడుగునా అవమానిస్తున్నారని మండిపడ్డారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించారని, విగ్రహాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. అధికారమదంతో పేర్లు మార్చ గలరు, విగ్రహాలు పగుల గొట్టగలరేమో కానీ ప్రజల గుండెల్లో నుంచి ఎన్టీఆర్‌ను తొలగించలేరని స్పష్టం చేశారు. అధికార మదంతో అన్నగారి విగ్రహాలు పగులగొడు తున్న వారి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. దుండగులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### తుఫాను బాధిత రైతులకు

# పెట్టుబడిలో సగం పరిహారం అందించాలి

**- తుఫానుకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** మిగ్‌జాం తుపాను ధాటికి సర్వం కోల్పోయిన రైతన్నలకు పెట్టుబడిలో సగమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరాకు సగటున 40వేల నుంచి 50వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు అందులో సగమైన ఉపశమనం అందిస్తే తప్ప మళ్లీ కోలుకునే పరిస్థితి లేదన్నారు. రుణమాఫీ చేసే అవకాశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. నోటికాడికి వచ్చిన పంట నీటిపాలైందని.. ఇప్పుడు ప్రభుత్వం ఆదుకోక పోతే ఆత్మహత్యలే దిక్కనే నిర్వేదంలో రైతులు ఉన్నారన్నారు. ముందస్తు హెచ్చరికలు, నష్ట నివారణ చర్యలు విషయంలో ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా పంట నష్టం వాటిల్లిందని ఆరోపించారు. నేలకొరిగిన పంటల్ని చూసి రైతులంతా కన్నీరుమున్నీరు అవుతుంటే సీఎం జగన్ ఉలుకుపలుకు లేకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని అధికారులకు ఆదేశాలిచ్చి చేతులు దులిపేసుకున్నారని మండిపడ్డారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల, యడ్లపాడు మండలం లింగారావుపాలెం, గణేశునివారిపాలెం, సందెపూడి, తుర్లపాడు, చిలకలూరిపేట గ్రామీణ మండలం వేలూరు, కుక్కపల్లివారిపాలెంలో పర్యటించిన ప్రత్తిపాటి స్థానిక టీడీపీ, జన సేన నాయకులతో కలిసి దెబ్బతిన్న వరి, పొగాకు, శనగ, మిరప, పత్తి, మినుము తదితర పంటలను పరిశీలించారు. రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వేలూరులో మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి తుపానుతో విపరీతమైన వర్షం, గాలులకు వ్యవసాయ, ఉద్యాన పంటలు బాగా దెబ్బ తిన్నాయన్నారు. కర్షకులు ఇంతకష్టాల్లో ఉంటే వారిని పలకరించి భరోసా కల్పించాల్సిన బాధ్యత మంత్రులు, స్థానిక శాసనసభ్యులపై లేదా అని ప్రశ్నించారు. జిల్లాలో మొత్తం అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులే ఉన్నారని.. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఇప్పుడు వారంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ఆదుకునే వారన్నారు. ఈ-క్రాప్ నమోదు అంటూ జగన్‌రెడ్డి రైతులను నమ్మించాడని.. ఎన్ని ఎకరాలు ఈ-క్రాప్ బుకింగ్ చేశారు.. ఎకరానికి ఎంత నష్ట పరి హారం ఇస్తారనే ప్రకటన ఇంతవరకూ ప్రభుత్వం నుం చి లేదన్నారు. స్థానిక అవినీతి మంత్రి ఎక్కడో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జనసేన నేత తోట రాజా రమేశ్**

రాష్ట్రంలో రైతులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా సహాయక చర్యలు చేపట్టాలని జనసేన తరఫున డిమాండ్ చేసినట్లు తెలిపారు. కానీ అధికారులు ఎక్కడా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. పరిపాలన చేతగాని, అవగాహన లేని సీఎం, మంత్రులను ప్రజలు ఎన్నుకోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. తుపాను ప్రభావంతో అన్ని రకాల పంటలు దెబ్బతిని ఒక్కో రైతు రూ.లక్షల్లో నష్టపోయారని వ్యాఖ్యానించారు. తుపాను ప్రభావంతో గత మూడ్రోజులుగా కురిసిన వర్షాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే స్థానిక మంత్రి రజిని కనీసం పరామర్శించ కుండా అందుబాటులో లేకుండా పోయారని విమర్శించారు. ఈ క్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథ రెడ్డి, పార్లమెంట్ రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవాజీ మదన్ మోహన్, ఎడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, రాష్ట్ర రైతు నాయకులు గుర్రం నాగ పూర్ణచంద్రరావు, మద్దినేడు శివరామకృష్ణ, కట్టా వేణు పలువురు నాయకులు విచ్చేశారు.

## కోస్తాలో తుఫాను.. అనంతలో కరవు వెంటాడుతోంది

- రైతులు వేలాది ఎకరాల్లో పంట నష్టపోయారు
- వైసీపీ నాయకులు మాత్రం బస్సు యాత్ర పేరుతో షో చేస్తున్నారు
- ఇందుకేనా మీకు అధికారం ఇచ్చింది.. ఇదేనా మీ చిత్తశుద్ధి
- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** కోస్తా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో తుఫాను కారణంగా రైతులు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి అల్లాడిపోతున్నా.. ప్రభుత్వ సాయం నామమాత్రంగా ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కూడా తుఫాను ప్రభావంతో పంట నష్టం జరిగిందన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి.. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ టీడీపీ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ అందులోని పథకాల గురించి అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. ముఖ్యంగా మహిళల కోసం తీసుకొచ్చిన పథకాలు, అలాగే రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే 20వేల రూపాయలు వంటి అంశాల గురించి అందరికీ వివరించారు. సునీత వెంబడి భారీగా కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. మీ భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని పథకాలు మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టారన్నారు. మరోవైపు రైతులకు విపత్కర పరిస్థితుల్లో ఆదుకునేందుకు చంద్రబాబు ప్రత్యేక నిధి కూడా కేటాయిస్తారని చెప్పారు. గతంలో కరవు వచ్చినప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ రూపంలో ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తుఫాను ప్రభావంతో కోస్తా, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. అటు వైపు ప్రాంతాలలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడికి పోయి బాధితులకు అండగా ఉండకుండా.. నియోజకవర్గాల్లో బస్సు యాత్రల పేరుతో షోలు చేస్తున్నారన్నారు. బస్సు యాత్రకు వచ్చిన నాయకులు ప్రతిపక్షాలను, చంద్రబాబుని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అంతమాత్రానికి బస్సు యాత్ర దేనికని ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు అండగా నిలబడాలని సూచించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆదిరెడ్డి రూ. 27 వేలు ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద వానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున రూ. 27 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. స్థానిక 46వ డివిజన్ ఆనందనగర్‌కు చెందిన శివకోటి దుర్గా ప్రసాద్ కిడ్నీ సంబంధిత వ్యాధి, అలాగే ప్లేట్ లెట్స్ తగ్గడంతో ఇబ్బందుల్లో ఉన్నారన్న సంగతిని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలుసుకున్నారు.

ఈ నేపథ్యంలో దుర్గాప్రసాద్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, వైద్యం చేయించుకునేందుకు కూడా డబ్బులు అవసరమైనందున ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నరగ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ మొకమాటి సత్యనారాయణ తదితరులతో కలిసి సదరు ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై జగన్ పై గుంటూరు తెలుగుయువత ఫిర్యాదు

**- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై మండిపాటు**




**గుంటూరు (చైతన్యరథం):** జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం గుంటూరు పార్లమెంటరీ తెలుగుయువత అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. తాను అధికారంలోకి వస్తే విద్యార్థులందరికి ఎంత ఖర్చునైనా భరిస్తానని అన్నారు. "మీ పిల్లలు డాక్టర్, ఇంజినీర్ ఇలా ఏది కావాలన్నా చదువుకోమనండి చదివించే పూచి నాది. విద్యార్థులందరికి మేనమామగా ఉండి వారి పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని నాడు ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీలు ఇచ్చారు." అని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చే సరికి మాట తప్పి మడమ తిప్పడంతో పాటు కంసమామగా మారి విద్యార్థులను నట్టేట ముంచారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి చేయకపోగా ఉన్నత చదువులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను సైతం నీరుగార్చారని అన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించడంతో పాటు... నాణ్యమైన విద్య దొరకక విద్యార్థులందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని అన్నారు. ఒక వైపు పాఠశాలలు మూసివేత, మరో వైపు ఉపాధ్యాయుల కొరత, ఇంకో వైపు పనికి రాని బైజూస్ లో అవినీతి మోతతో విద్యా వ్యవస్థను అథమ స్థాయికి చేర్చారని మండిపడ్డారు. గడిచిన నాలుగున్నరేళ్లల్లో దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారని, దాదాపు 120కి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఇవి జగన్ రెడ్డి హత్యలు కాదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కుంచకర్ల ధర్మతేజ, మంగళగిరి నియోజకవర్గం నాయకులు జీవన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నక్క హేమంత్, పార్లమెంటరీ కమిటీ సభ్యులు దొంత ప్రశాంత్ గౌడ్, సాయి పలు కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

పివోకే కంటే ముందుగా

# అక్కడ నుండి ఒక ఆపిల్ తీసుకురండి

## అమిత్ షాకు కాంగ్రెస్ ఎంపీ కౌంటర్



**ఢిల్లీ:** లోక్‌సభలో పాక్ ఆక్రమిత్ కశ్మీర్ (పీవోకే) అంశాన్ని ప్రస్తావిస్తూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. కశ్మీర్ దుస్థితికి నెహ్రూ చేసిన రెండు తప్పిదాలే కారణమంటూ షా వ్యాఖ్యానించడాన్ని పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. పీవోకే కంటే ముందు అక్కడి నుంచి ఒక యాపిల్‌ను తీసుకురండి అంటూ సవాల్ విసిరింది. అమిత్ షా దివంగత నేత నెహ్రూపై చేసిన వ్యాఖ్యలకు పశ్చిమ బెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి ఘాటుగా స్పందించారు. "పీవోకే అంశంపై ఒక రోజంతా కచ్చితంగా చర్చ జరపాలి. అమిత్ షా చెబుతునట్లు నెహ్రూ తప్పు చేశారనే అనుకుందాం. అయితే, 2019లో పీఓకేని వెనక్కి తీసుకువస్తామని కేంద్రంలోని భాజపా హామీ ఇచ్చింది. మరి... పీఓకేను తీసుకోకుండా మిమల్ని అడ్డుకున్నదెవరు? " అంటూ ప్రశ్నించారు. పీఓకే మీదుగా అనుసంధాన కారిడార్ ఏర్పాటు చేసిన సీపెక్ (చైనా-పాకిస్థాన్ ఎకానమిక్ కారిడార్) ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతోంది. ఇంత జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల లోగా పీఓకేను వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలా జరిగితే దేశంలోని అన్ని ఓట్లను భాజపానే పొందవచ్చన్నారు. పీవోకేను వెనక్కి తీసుకురావడం అటుంచి కనీసం ముందైతే ఒక యాపిల్‌ను తీసుకురండి అంటూ సవాల్ విసిరారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ... చేతల్లో మాత్రం వాటిని నిరూపించుకోలేరు అంటూ ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా... జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు, జమ్మూ కశ్మీర్ రీఆర్గనైజేషన్ (సవరణ) బిల్లులను కేంద్రం బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. సభ వీటిని ఆమోదించిన అనంతరం అమిత్ షా మాట్లాడుతూ నెహ్రూపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ మొత్తాన్ని గెలుచుకోక ముందే నెహ్రూ కాల్పుల విరమణ ప్రకటించడం ఒక తప్పైతే... అక్కడి ప్రజల బాధలను ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకెళ్లకపోవడం మరో తప్పిదమంటూ ఆరోపించారు. మూడు రోజుల తర్వాత కాల్పుల విరమణ ప్రకటించి ఉంటే నేడు పీవోకే మన దేశంలో భాగమై ఉండేదని షా అన్నారు.

## బీజేపీ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం



**ఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 రాష్ట్రాల్లో బీజేపీ అధికారం కైవసం చేసుకుంది. ఈ ఉత్సాహంతో ఇవాళ ఢిల్లీలో బీజేపీ పార్లమెంటరీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఆయన సమావేశ మందిరానికి రాగానే పార్టీ ఎంపీలు "మోదీ జీ కా స్వాగ్ హై" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలతో స్వాగతం పలికారు.

రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ లలో ముఖ్యమంత్రుల ఎంపికపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీజేపీ తొలిసారిగా సమావేశం నిర్వహించింది. సభ 4వ రోజు ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. రాబోయే 5 ఏళ్లలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ని ఢీ కొట్టే సమర్థవంతమైన నేతని ముఖ్యమంత్రిగా ఆమోదించడం బీజేపీ ముందున్న కీలకమైన పని. 2024 లోక్ సభ ఎన్నికలకు సమాయత్తమవుతన్న కాంగ్రెస్ పార్టీకి 3 రాష్ట్రాల్లో ప్రతికూల ఫలితాలు రావడం కాస్తంత నిరాశకలిగించింది. తెలంగాణ లో అధికార బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది.

## కులాంతర వివాహాలను నిరోధించలేం : కేరళ సీఎం విజయన్



**కొచ్చి:** కులాంతర వివాహాలను నిరోధించలేమని, అవి ఈ రాష్ట్రంలో జరుగుతున్న మార్పులో భాగమే అని కేరళ సీఎం విజయన్ అన్నారు. కోజికోడ్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక యువకుడు, ఒక యువతి.. ఒకర్ని ఒకరు ఇష్టపడి.. పెళ్లి చేసుకోవాలనుకుంటే, వారి కులం, మతంతో సంబంధం లేకుండా, ఆ బంధాన్ని ఎవరూ అడ్డుకోలేరని విజయన్ అన్నారు. కులాంతర వివాహాలకు ఎప్పుడూ పేరెంట్స్ నుంచే వ్యతిరేకత వస్తూనే ఉందని, కానీ ఎప్పుడు కూడా అలాంటి పెండ్లిళ్లు ఆగలేదని ఆయన అన్నారు. సీపీఎంతో పాటు ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న విద్యార్థి సంఘాలు.. కులాంతర, మతాంతర విహాలను ప్రోత్సహిస్తున్నట్లు ఇటీవల ఆ రాష్ట్రానికి చెందిన ఓ ఇస్లామిక్ గురువు ఆరోపించారు. సెక్యులరిజం పేరుతో ఆ పెండ్లిళు జరిపిస్తున్నట్లు విమర్శించారు. దీనిపై విజయన్ స్పందిస్తూ.. ఎస్ఎఫ్ఐ కానీ, డీవైఎఫ్ఐ కానీ.. కులాంతర వివాహాలకు బ్యూరోలుగా వ్యవహరించడంలేదన్నారు. ఈ మార్పులన్నీ కాలానుగుణం జరుగుతున్నట్లు చెప్పారు. ఏ సంస్థ కానీ, ప్రభుత్వం కానీ ఇలాంటి వివాహాలను ప్రోత్సహించడం లేదన్నారు.

## ఏపీ, తమిళనాడుకు రెండో ఇన్‌స్టాల్మెంట్ నిధులు రిలీజ్ : అమిత్ షా



**న్యూఢిల్లీ:** మిచౌంగ్ తుఫాన్ వల్ల తమిళనాడు, ఏపీలో వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఆ రెండు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో నష్టం జరిగింది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో నష్టం భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎస్డీఆర్ఎఫ్ నిధులను రెండు రాష్ట్రా లకు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖను ప్రధాని మోదీ ఆదేశించినట్లు ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎస్డీ ఆర్ఎఫ్ నిధుల్లో ఏపీకి 493 కోట్లు, ఏపీలో 450 కోట్లు రిలీజ్ చేయనున్నట్లు ఆయన తన ట్వీట్‌లో చెప్పారు. అయితే రెండు రాష్ట్రాలకే ఇప్పటికే తొలి ఇన్‌స్టాల్మెంట్‌ను రిలీజ్ చేసినట్లు వెల్లడించారు. గడిచిన 8 ఏండ్లలో చెన్నైలో వరదలు రావడం ఇది మూడవసారి. అధిక వర్షాల వల్ల మెట్రో నగరాల్లో అకస్మికంగా వరదలు వస్తున్నాయని అమిత్ షా అన్నారు.

## సహజీవనం అనేది ప్రమాదకరమైన జబ్బు



- లోక్‌సభలో బిజెపి ఎంపీ వ్యాఖ్యలు

**ఢిల్లీ:** సహజీవనం అనేది ఓ 'ప్రమాదకరమైన జబ్బు' అని భాజపా ఎంపీ పేర్కొన్నారు. దాన్ని సమాజం నుంచి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. హరియాణాకు చెందిన భాజపా ఎంపీ ధరంవీర్ సింగ్ లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతూ.. ప్రేమ వివాహాల్లో విడాకుల శాతం అధికంగా ఉంటోందని పేర్కొన్నారు. "తీవ్రమైన ఈ అంశాన్ని ప్రభుత్వం, పార్లమెంటు దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నా. 'వసుధైవ కుటుంబమ్' అనే తత్వానికి భారతీయ సంస్కృతి ప్రసిద్ధి. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే మన సామాజిక నిర్మాణం కూడా భిన్నమైనది' అని హరియాణాకు చెందిన భాజపా ఎంపీ ధరంవీర్ సింగ్ పేర్కొన్నారు. ప్రేమ వివాహాల్లో విడాకుల శాతం అధికంగా ఉంటోందన్నారు. వివాహ బంధం విషయంలో వధూవరుల తల్లిదండ్రుల అంగీకారం తప్పనిసరిగా ఉండాలని అభిప్రాయపడ్డారు. సహజీవనం అనేది ప్రస్తుతం సమాజంలో ఓ ప్రమాదకరమైన జబ్బుగా మారుతోందని భాజపా ఎంపీ ధరంవీర్ పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాల్లో ఇది సాధారణమే అయినప్పటికీ... మనదేశంలో కూడా ఈ తరహా బంధాలు 'పెరుగుతున్నాయన్నారు.

వీటి పరిణామాలు మాత్రం అత్యంత భయంకరంగా ఉంటున్నాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా శ్రద్ధా వాకర్-అఫ్తాబ్ పూనావాల కేసును ఆయన ఉదహరించారు. ఈ నేపథ్యంలో సహజీవనానికి వ్యతిరేకంగా చట్టం తీసుకురావాలని... తద్వారా ఈ ప్రమాదకరమైన వ్యాధిని సమాజం నుంచి నిర్మూలించగలమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఇప్పటికీ పెద్దలు కుదిర్చిన వివాహాలకే అధిక ప్రాధాన్యం ఉందని ధరంవీర్ అభిప్రాయపడ్డారు. అమెరికాలో విడాకుల రేటు 40శాతంగా ఉంటే భారత్‌లో అది 1.1శాతంగా ఉందని గుర్తు చేశారు. ఇటీవల మనదేశంలోనూ విడాకుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ. ప్రేమ వివాహాల్లోనే అవి అధికంగా ఉంటున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రేమ వివాహాలకు వధూవరుల తల్లిదండ్రుల అంగీకారాన్ని తప్పనిసరి చేయాలని సూచించారు.

## ఇస్రోకి అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ

- భూకక్ష్యలోకి చంద్రయాన్ - 3 ప్రొపల్షన్ మాడ్యూల్..



**ఢిల్లీ:** చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలే ధ్యేయంగా భారత్ ప్రవేశపెట్టిన చంద్రయాన్ - 3 విషయంలో ఇస్రో మరో రికార్డు క్రియేట్ చేసింది. చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ప్రొపల్షన్ మాడ్యూల్‌ని విజయవంతంగా మళ్లీ భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అయితే ఈ ప్రయోగాన్ని మొదట అనుకోలేదని ఇస్రో సైంటిస్టులు తెలిపారు. చంద్రుడి ఉపరితలంపై ప్రయోగాలకోసం పంపిన ఈ మూన్ మిషన్ తాజా రికార్డు మరింత లోతుగా ప్రయోగాలు చేయడానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. జాబిల్లిపై నమూనాలు సేకరించి అక్కడ నుంచి తిరిగి వచ్చే మిషన్ కోసం ప్రణాళికలు రూపొందించేందుకు ప్రొపల్షన్ మాడ్యూల్‌లోని అదనపు సమాచారం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ ఏడాది జులై 14న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి చంద్రయాన్-3 మిషన్‌ను ఇస్రో ప్రయోగిం చింది. అది విజయవంతం కావడంతో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండింగ్ మాడ్యూల్ వేరయ్యాయి. ఆగస్టు 23న జాబిల్లిపై ల్యాండర్ విజయవంతంగా దిగింది. ల్యాండింగ్ మాడ్యూల్ లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ 15 రోజులు పరిశోధనలు కొనసాగించి తరువాత నిద్రాణ స్థితిలోకి చేరుకున్నాయి.

**ఇస్రోకి ప్రధాని ప్రశంసలు..**

చంద్రయాన్ -3 తాజా విజయం పట్ల ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇస్రో సైంటిస్టులు తాజాగా మరో మైలురాయిని చేరుకోవడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. భవిష్యత్తు అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో మరో సాంకేతిక మైలురాయిని అందుకుందన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి మనుషుల్ని పంపాలనే లక్ష్యంతో సైంటిస్టులు పని చేస్తున్నట్లు తెలిపారు.

# రిపబ్లికన్ డిబేట్‌లో దూకుడు ప్రదర్శించిన వివేక్ రామస్వామి



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరిగిన నాలుగో విడత చర్చా కార్యక్రమం వాడీవేడిగా జరిగింది. ఈ వేదికపై భారతీయ మూలాలు ఉన్న వివేక్ రామస్వామి దూసుకెళ్లారు. దీనిలో నలుగురు అభ్యర్థులూ ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఈ చర్చలో భారత సంతతి వ్యక్తులు నిక్కీ హేలీ, వివేక్ రామస్వామితోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డి శాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ పాల్గొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సారి కూడా చర్చకు డుమ్మా కొట్టి, నిధుల సమీకరణ కోసం ఫ్లోరిడాలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు.

యూనివర్సిటీ ఆఫ్ అలబామాలోని మూడీ మ్యూజిక్ హాలులో జరిగిన చర్చలో నిక్కీ హేలీనే లక్ష్యంగా వివేక్ రామస్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమె అవినీతిపరురాలని, మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా. ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల నుంచి నిధులు తీసుకుని ప్రసంగాలు చేస్తున్నారని ఆరోపించారు. డెమోక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే రీడ్ హాఫ్మన్ అనే బిలియనీర్ నుంచి నిక్కీ, ఆమె కుటుంబం 2.5 లక్షల డాలర్లు లబ్ధి పొందారని వివేక్ ఆరోపించారు. గత మూడు చర్చా కార్యక్రమాల్లో వివేక్‌కు దీటుగా బదులిచ్చిన నిక్కీ.. ఈ విడత చర్చలో చాలాసేపు మౌనంగానే ఉండిపోయారు. ఒక దశలో ఆమెకు మద్దతుగా మరో అభ్యర్థి క్రిస్ క్రిస్టీ వివేక్‌పై విరుచుకుపడ్డారు.

వివేక్ ఆడంబరం కోసం మాట్లాడే వ్యక్తని, ఉక్రెయిన్‌పై రెండు నాల్కల ధోరణి ప్రదర్శించారని క్రిస్ విమర్శించారు. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వదిలేయడమే యుద్ధానికి పరిష్కారమని వివేక్ గతంలో చెప్పినట్లు ఆరోపించారు. వీటిని అక్కడే ఉన్న వివేక్ ఖండించారు. తాను ఎక్కడా అలా చెప్పలేదని అన్నారు.



మరోవైపు ట్రంప్ గైర్హాజరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న వారిలో మిగిలిన నలుగురు తనకు సమఉజ్జీలు కాదని ట్రంప్ భావిస్తున్నారని, అందుకే ఆయన చర్చలో పాల్గొనడం లేదని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం 60 శాతం రిపబ్లికన్ ఓటర్ల మద్దతుతో డొనాల్డ్ ట్రంప్ ఈ రేసులో అగ్రగామిగా నిలుస్తున్నారు. అధ్యక్షుడిగా పార్టీ నామినేషన్ తనకే లభిస్తుందంటూ ఆయన మొదటి నుంచీ అభ్యర్థుల చర్చల్లో పాల్గొనడం లేదు.

## పాకిస్థాన్ మద్దతు కోరిన హమాస్..!

దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక సమస్యలతో విలవిల్లాడుతోంది. సొంత దేశంలో జరుగుతున్న వరుస ఉగ్రదాడులనే నిలువరించలేకపోతోంది. అలాంటి పాక్.. ఇప్పుడు గాజా నగరంపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడిని అడ్డుకోగలదట. ఇజ్రాయెల్ను ఆపడం ధైర్యవంతమైన' పాక్‌కే సాధ్యమట. ఈ విషయాన్ని పార్కు చెందిన ఓ మీడియా సంస్థ కథనంలో పేర్కొంది. గాజాలో ఇజ్రాయెల్, హమాస్ దళాల మధ్య భీకర పోరు సాగుతోంది. ఈ క్రమంలో యుద్ధంలో కీలక ముందడుగు పడింది. ఇజ్రాయెల్ దళాలు హమాస్ గాజా ప్రభుత్వ అధిపతి యాహ్యా సిన్వార్ ఇంటిని చుట్టుముట్టాయి. గాజాలోని ఖాన్ యూనిస్ నగరం నడిబొడ్డుకు తమ దళాలు చేరుకొన్నాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ వీడియో సందేశంలో ప్రకటించారు. అతడు ఆ ఇంటి నుంచి ఇప్పటికే పారిపోయి ఉండొచ్చని.. కానీ, తమ దళాలు త్వరలోనే అతడిని చేరుకొంటాయన్నారు.

హమాస్‌ను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఈ సమయంలో పాక్ మీడియా సంస్థ కథనం బయటకు వచ్చింది. అయితే హమాస్‌కు చెందిన ఇస్మాయిల్ హనియా పాక్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పాకిస్థాన్ మద్దతు కోరారు. ఇజ్రాయెల్‌కు పాకిస్థాన్ నుంచి ప్రతిఘటన ఎదురైతేనే తప్ప ఈ ఘర్షణ ఆగదని వ్యాఖ్యానించారు. గాజాలో ఒక శరణార్థి శిబిరంలో జన్మించిన



ఇస్మాయిల్.. ప్రస్తుతం ఖతార్ నుంచి హమాస్ రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇరుపక్షాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసింది. కానీ తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను పెంచింది. ప్రస్తుతం గాజా అంతటా విస్తరించడంతో మళ్లీ ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఉత్తర గాజాలోని సిటీ పూర్తిగా ధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. దక్షిణ గాజాలో కూడా అదే పరిస్థితి తలెత్తే అవకాశముందని పాలస్తీనీయులు ఆందోళన చెందుతున్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో గూగుల్ మరో అడుగు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిలో గూగుల్ మరో అడుగు ముందుకు వేసింది. గూగుల్ జెమిని (Google Gemini) పేరుతో అత్యంత అడ్వాన్స్ వెర్షన్ ఏఐ మోడల్ను ప్రపంచానికి పరిచయం చేసింది. ఇది టెక్స్, ఫొటో, ఆడియో, వీడియో, కోడింగ్ వంటి వివిధ రకాల సమాచారాన్ని 90 శాతం కచ్చితత్వంతో యూజర్లకు అందిస్తుందని తెలిపింది. జెమిని 10 వెర్షన్ను మూడు వేరియంట్లలో తీసుకొచ్చారు. జెమిని అల్ట్రా, జెమిని ప్రో, జెమిని నానో. ఇది డేటా సెంటర్ల నుంచి మొబైల్ డివైజ్ల వరకు అన్నింటిలో పనిచేస్తుందని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తెలిపారు.

శాస్త్రీయ పరిశోధనలకు సంబంధించిన పరిశోధన పత్రాల్లో గ్రాఫ్లు, గణాంకాలను రూపొందించగలదు. విద్యార్థుల హోంవర్క్ సాయపడుతుంది. ఉదాహరణకు మ్యాథ్స్ హోంవర్క్‌ను ఫొటో తీసి జెమినిలో అప్లోడ్ చేస్తే.. దానికి కచ్చితమైన సమాధానం ఇస్తుంది. దీనికి సంబంధించిన వీడియోను గూగుల్ షేర్ చేసింది. దాంతోపాటు




ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్లను రాయడంతోపాటు యూజర్లకు సులభమైన పద్ధతిలో వివరిస్తుంది. జెమిని ప్రస్తుతం ఆంగ్ల భాషలో మాత్రమే అందుబాటులో ఉంది. భవిష్యత్తులో ప్రపంచంలోని అన్ని భాషల్లో పరిచయం చేస్తామని గూగుల్ తెలిపింది. గూగుల్ సెర్చ్ ఇంజిన్, క్రోమ్ బ్రౌజర్ సహా ఇతర గూగుల్ సర్వీసుల్లో జెమిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు.

## యూఏఈలో దుమ్ము కాలుష్యంపై ముందస్తు హెచ్చరికలు

యూఏఈలో ఇసుక, ధూళి తుఫానుల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థను జారీ చేసింది. శ్వాసకోశ పరిస్థితులతో నివాసితులను అప్రమత్తం చేయడానికి మరియు ఆరోగ్యం, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించడానికి దీనిని కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. ఈ వ్యవస్థ ప్రజల-కేంద్రీకృత విధానంతో ఎమిరేట్స్ వాతావరణ కార్యక్రమానికి అనుగుణంగా ఉంటుందని ఎక్స్‌పో సిటీ దుబాయ్‌లో జరుగుతున్న COP28 సందర్భంగా ఆరోగ్య, నివారణ మంత్రిత్వ శాఖలోని పబ్లిక్ హెల్త్ అండ్ ప్రివెన్షన్ విభాగం డైరెక్టర్ డాక్టర్ నాదా అల్ మార్జౌకి బుధవారం తెలిపారు. ప్రభావ ఆధారిత SDS హెచ్చరిక ఊపిరితిత్తులు, గుండె సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు సహాయపడుతుందని డాక్టర్ అల్ మారౌకి పేర్కొన్నారు.

ఇసుక, ధూళి తుఫానులను అంతర్జాతీయ ఆందోళన కలిగించే సమస్యలుగా గుర్తిస్తూ, డాక్టర్ అల్ మార్జౌకి ఆరోగ్యం, వాతావరణ మార్పుల మధ్య సంబంధాన్ని కూడా నొక్కి చెప్పారు. ఆమె "పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ఫలితంగా తరచుగా వేడిగాలులు, అడవి మంటలు, వరదలు, ఉష్ణమండల తుఫానులు సంభవించడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన కమ్యూనిటీల ఆరోగ్యం, శ్రేయస్సుపై కూడా



ఎక్కువ ప్రభావం చూపుతోంది.

దీని కోసం, ఆమె COP28 ప్రెసిడెన్సీని, ప్రపంచ ఆరోగ్య సంస్థను COP28 UAE డిక్లరేషన్ ఆన్ క్లైమేట్ అండ్ హెల్త్‌ని ప్రశంసించారు, ఇది డిసెంబర్ 2న 123 దేశాలు సంతకం చేశాయి, "మరింత వాతావరణాన్ని తట్టుకోగల ఆరోగ్య వ్యవస్థలను నిర్మించడం" లక్ష్యంగా పెట్టుకుంది. COP28 వద్ద చేసిన నిబద్ధతను బ్యాకప్ చేయడానికి వాతావరణం, ఆరోగ్యంపై కొత్త ఆర్థిక కట్టుబాట్ల సమితి ప్రకటించింది.

## అమెరికాలో మరోసారి పేలిన తూటా..

### ముగ్గురు మృతి, మరొకరికి గాయాలు



అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. లాస్ వెగాస్‌లోని నెవాడా విశ్వవిద్యాలయంలో బుధవారం సాయంత్రం 5:15 గంటలకు దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కాల్పుల్లో గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని యూఎస్ అధికారులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తిని గుర్తించామని లాస్ వెగాస్ పోలీసులు చెప్పారు. కాల్పులు జరిపిన వ్యక్తి మృతదేహాని గుర్తించారు. కాల్పుల ఘటన అనంతరం యూనివర్శిటీని పోలీసులు ఖాళీ చేయించారు. బ్యాక్‌ప్యాక్‌లతో ఉన్న పలువురు విద్యార్థులను పోలీసులు క్యాంపస్ వెలుపలికి తీసుకెళ్లడం కనిపించింది. నెవాడా యూనివర్శిటీ క్యాంపస్‌లో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని ప్రొఫెసర్ విన్సెంట్ పెరెజ్ చెప్పారు.

కాల్పుల శబ్దాన్ని విని తాము లోపలకు పరుగెత్తామని ప్రొఫెసర్ చెప్పారు. కాల్పుల ఘటనతో దక్షిణ నెవాడా యూనివర్శిటీని మూసివేశారు. యూనివర్శిటీ సమీపంలోని రోడ్లను సైతం పోలీసులు మూసివేశారు. లాస్ వెగాస్ క్యాంపసులో 25వేలమంది అండర్ గ్రాడ్యుయేట్లు, 8వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్లు చదువుతున్నారు.

### ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో

## యూఏఈలో మానసిక అరోగ్య సమస్యలు..

గాజా యుద్ధం తీవ్రతరం కావడం, స్ట్రిప్లో ఇజ్రాయెల్ బాంబు దాడి కారణంగా సంభవించిన వినాశనం యూఏఈలో మానసిక ఆరోగ్య కేసుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదలకు దారితీసిందని ది లైట్ హౌస్ అరేబియా యొక్క క్లినికల్ సైకాలజిస్ట్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సలీహా అఫ్రిది అన్నారు. గాజా సంక్షోభం రెండు నెలల మార్కు చేరువవుతున్నందున, ఇప్పటికే వేలాది మందిని చంపిన యుద్ధం బాధితుల భయాందోళనలకు ఉపశమనం లభించడం లేదు. ఆరు రోజుల పాటు కొనసాగిన తాత్కాలిక సంధి తర్వాత గాజాలో ఇజ్రాయెల్ బాంబు దాడులు కొనసాగుతున్నందున హృదయ విదారక చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో ప్రసారం అవుతున్నాయి. "గ్రాఫిక్ చిత్రాలు, కథనాలను నిరంతరం బహిర్గతం చేయడాన్ని మేము గమనిస్తున్నాము. దీని ఫలితంగా వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా హింసను చూసే వ్యక్తులలో అనేక మానసిక, శారీరక, అభిజ్ఞా లక్షణాలు కనిపిస్తాయి" అని పెద్దలు మరియు కుటుంబాల స్పెషలిస్ట్ సైకాలజిస్ట్ హిబా సేలం చెప్పారు. సేజ్ క్లినిక్ లు డిసెంబరు 27 నుంచి భావోద్వేగ, మానసిక రోగులకు రెండు వారాలకు ఒకసారి ఆన్‌లైన్‌లో సేవలను అందించనున్నట్లు ప్రకటించింది.

# ఏపీ ప్రజలారా!
## మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకున్నారా?



**ధీమాగా ఉండొద్దు... ఒకసారి చెక్ చేసుకోండి!**
**ఎన్నికల అక్రమాలను నిరోధించండి**

**ఆన్‌లైన్లో కూడా మీ ఓటు చెక్ చేసుకోవచ్చు**

**https://electoralsearch.eci.gov.in/ కు వెళ్ళండి**




అక్కడ మీ వివరాలు,
ఓటర్ ఐడీ నెంబరు లేదా
మొబైల్ నెంబరులలో ఏదో ఒకదాని ద్వారా
మీ ఓటు ఉందో, లేదో చెక్ చేసుకోండి

ఓటు విషయంలో
మీ సందేహాలకు
టీడీపీ సాయం కావాలా?

**89191 96329**
నెంబరుకు కేవలం వాట్సాప్
సందేశం పంపండి